నేటి దినపత్రిక
సూర్య
బుధవారం
27 డిసెంబరు
2023
పేజీలు 12
అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్



# దేశ చరిత్రలో మైలురాయి
# ఆడుదాం ఆంధ్రా







## గుంటూరు లయోలా క్రీడా మైదానంలో అట్టహాసంగా ప్రారంభం

### క్రీడలతో ఊరూవాడ పండుగ వాతావరణం: సీఎం జగన్



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: మంగళవారం గుంటూరు సమీపంలోని నల్లపాడు వద్ద ఉన్న లయోలా పబ్లిక్ స్కూల్ క్రీడ మైదానంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆడుదాం ఆంధ్రా 2023 పోటీలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక యువజనసర్వీసుల శాఖ మంత్రి ఆర్ కె రోజా, రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ, వైద్య, విద్యా శాఖ మంత్రి విడదల రజని, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హెనీ క్రిస్టీనా, రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్యరామిరెడ్డి, పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్, శాసనమండలి విప్ లేళ్ళ అప్పిరెడ్డి, రాష్ట్ర యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రధ్యుమ్నా, జిల్లా

3లో...

# సీఎం జగన్ పర్యటనలో ఫ్లెక్సీ కలకలం

**నేటి దినపత్రిక సూర్య, గుంటూరు బ్యూరో**

గుంటూరు జిల్లాలో సీఎం జగన్ పర్యటన మంగళవారం జరిగింది. నేపథ్యంలో అక్కడ ఏర్పాటు చేసిన ఓ ఫ్లెక్సీ కలకలం సృష్టించింది. పోరంబోకు భూమిని కాపాడు జగనన్నా అంటూ వైకాపా నేత చల్లా అచ్చిరెడ్డి పేరుతో నల్లపాడులో ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం తీవ్ర చర్చనీయాంశ మైంది. 'ఆడుదాం ఆంధ్రా' క్రీడల ప్రారంభోత్స వానికి మంగళవారం సీఎం జగన్ నల్లపాడు రానున్నారు. జగన్ పర్యటనను తెలుగు యువత, విద్యార్థి సంఘాల నాయకులు తీవ్రంగా




వ్యతిరేకిస్తున్నారు. "ఆడుదాం ఆంధ్రా సరే.. ఆట స్థలాలు ఎక్కడ" అని నినాదాలు చేస్తూ గుంటూరు చుట్టుగుంట కూడలిలో ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి జగన్‌కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. వారిని పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం నుంచి 'ఆడుదాం ఆంధ్రా' పేరిట క్రీడా పోటీలు నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. నల్లపాడులోని లయోలా పబ్లిక్ స్కూల్‌లో ముఖ్యమంత్రి జగన్ లాంఛనంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఫిబ్రవరి 10 వరకు 47 రోజుల పాటు ఈ పోటీలు జరగనున్నాయి. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.



## 'ఆడుదాం ఆంధ్రా'
# ఆరంభం అదిరింది

### సింగ్‌నగర్ మైదానంలో ఉత్సాహంగా ప్రారంభమైన క్రీడా సంరంభం

- మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు ఇదో గొప్ప వేదిక
- ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించేందుకు పోటీలు దోహదం
- ఆరోగ్యకర జీవనశైలిని పెంపొందించేందుకూ వీలు



ఎన్టీఆర్ జిల్లాలో 1.17 లక్షల మంది రిజిస్ట్రేషన్: కలెక్టర్ ఎస్.డిల్లీరావు, ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్

5లో...



## వైకాపా హయాంలో దోపిడీ రాజ్యం

### మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

# జననేత జన్మదిన వేడుకలు మరచిన నేతలు

3లో...

### విజ్ఞానదాయకం.. వినోదాత్మకం
# నంది నాటకోత్సవం



- కళాత్మక నాటికల ప్రదర్శన
- సమాజ హితాన్ని బోధిస్తున్న సందేశాత్మక నాటికలు
- కళాకారులకు విశేష వసతుల కల్పన

# పరిపాలనా దక్షుడు అటల్ బిహారీ వాజ్ పాయ్ : కంతేటి



తుళ్లూరు మేజర్ న్యూస్ దేశ ప్రజలకు సుపరిపాలన అందించిన మహనీయుడు గొప్ప వ్యక్తి పరిపాలనా అధ్యక్షుడు అటల్ బిహారీ వాజ్పాయ్ అని తాడికొండ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య పేర్కొన్నారు సోమవారం మండల కేంద్రంలో దివంగత నేత అటల్ బిహారీ వాజ్పాయ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 25 ను భారత ప్రభుత్వము నరేంద్ర మోడీ ప్రభుత్వం 2014 లో సుపరిపాలన దినముగా ప్రకటించింది అని అన్నారుమధ్యప్రదేశ్ గ్వాలియర్ లో జన్మించిన వాజ్పేయి కాన్పూర్ లో దయానంద ఆంగ్లవైదిక కళాశాల నుండి రాజనీతి శాస్త్రం లో ఎంఏ ప్రథమ శ్రేణి లో పట్టా పొందారు అన్నారు. 1951 లో కొత్తగా ఏర్పడిన భారతీయ జనసంఘ అనే హిందూ దక్షిణ పక్ష రాజకీయ పార్టీ లో పనిచేయటానికి ఆర్ఎస్ఎస్ ఆయనను నియమించింది అతి తక్కువ కాలంలో జన సంఘం నాయకుడు శ్యాంప్రసాద్ ముఖర్జీకి ముఖ్య అనుచరుడుగా సహాయకుడిగా మారాడు .3.9. లోక్ సభ మినహాయించి 14వ లోక్ సభ ముగిసే వరకు పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించారు 2.సార్లు రాజ్యసభకు ఎన్నికైనారు 1968 నుండి 1973 వరకు జనసంఘ పార్టీ అధ్యక్షుడిగా ఉన్నారు 1980 నుండి 1986 వరకు భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా పని చేసినారు 1996లో మొదటిసారి ప్రధానమంత్రి పదవి పొంది 13 రోజులకే పరిమితమైంది 1998 రెండోసారి ప్రధానమంత్రి పదవిసేపటి 13 నెలలు పాలించారు 1999లో 13వ లోక్ సభ ఎన్నికల తర్వాత మరోసారి ప్రధానమంత్రి పదవిసేపటి 2004 వరకు పదవిలో ఉన్నారు 1994లో ఉత్తమ పార్లమెంటరీ అవార్డు లభించింది 2015లో భారత ప్రభుత్వం భారతరత్న పురస్కారం ప్రకటించింది . విలువలతో కూడిన వ్యక్తిత్వం కలిగినటువంటి వాజ్ పేయ్ 16.8.2018 ఆలిండియా మెడికల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ న్యూఢిల్లీ లో మరణించారు ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

# వాగ్దేవి కళా పీఠం ఆధ్వర్యంలో ప్రజ్ఞాచారికి సత్కారం



తెనాలిరూరల్,మేజర్ న్యూస్: విజయవాడ వర్కింగ్ జర్నలిస్ట్ ప్రెస్ క్లబ్ నందు వాగ్దేవి కళా పీఠం నిర్వహించిన మూడవ వార్షి కోత్సవ వేడుకల సందర్భంగా వ్యవస్థాపకులు శ్రీకవి పండిత గానుగుల యుగంధరచార్య కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కవి సమ్మేళనంలో కొలకలూరు గ్రామానికి చెందిన సాహితీ రత్న నూతక్కి పూర్ణ ప్రజ్ఞా చారి పాల్గొని తన నిస్వార్ధ జీవి శీర్షిక పేరున ఉపాధ్యాయుని నిస్వార్ధ సేవలు కొనియాడుతూ తన పద్య పఠనం చేశారు. పద్య రచన అంతరించి పోతున్న నేటి కాలంలో కవిప్రజ్ఞా చారి చదివిన నిస్వార్ధ జీవి శీర్షిక పద్యాలు ఉపాధ్యాయుని నిస్వార్ధ సేవను సమాజానికి తెలిపి మేలుకొలుపే విధంగా ఉన్నాయన్నారు. సంస్థ అధ్యక్షులు గానుగుల యుగంధరచార్య,ముఖ్య అతిథి అసమాన అవధాన భూషణ పాలపర్తి శ్యామలానంద కుమార్,తెలుగు భాషా పరిశోధకులు జి.వి.పూర్ణ చందువంటి ప్రముఖులు పూర్ణ ప్రజ్ఞాచారికి ప్రశంసాపత్రాన్ని అందజేసి దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు.

# తాడేపల్లిలో ఘనంగా సిపిఐ 99వ వ్యవస్థాపక దినోత్సవం





తాడేపల్లి మేజర్ న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 99వ వార్షికోత్సవం సందర్భంగా తాడేపల్లిలో సిపిఐ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా తాడేపల్లి సిపిఐ పార్టీ కార్యాలయం పైన సిపిఐ సీనియర్ నాయకులు మానికొండ డాంగే జెండాను ఆవిష్కరించారు. గేటు వద్ద ఉన్న సిపిఐ స్థూపం వద్ద సిపిఐ సీనియర్ నాయకులు మునగాల రామారావు, జెండాను ఆవిష్కరించారు. నెహ్రూ బొమ్మ సెంటర్లో కర్రి సీతా రామయ్య స్థూపం వద్ద సిపిఐ తాడేపల్లి పట్టణ సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య పార్టీ జండా ను ఆవిష్కరించారు, నులక పేటలో రామారావు జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 సంవత్సరంలో మన దేశంలోని ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ నగరంలో ఆవిర్భవించడం జరిగినదన్నారు. సిపిఐ పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి అనేకమైన పోరాటాలు చేపట్టామన్నారు. అందులో భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కోసం పెద్ద ఎత్తున ఉద్యమంలో పాల్గని దేశవ్యాప్తంగా కార్మిక ఉద్యమాలు నిర్వహించి స్వతంత్రం కోసం ఉద్యమించామన్నారు. దేశ స్వతంత్రం వచ్చిన తర్వాత ప్రజలందరికీ సమాన రాజకీయ ఆర్థిక అవకాశం కోసం పోరాటాలు చేసినదన్నారు. అలాగే భూ సంస్కరణల అమలు కోసం పెద్ద ఎత్తున ఉద్యమించినదని తెలిపారు. ఈ ఉద్యమం ఫలితంగానే దేశంలో ఉన్న పేదలందరికీ భూ పంపిణీ ప్రభుత్వాలు చేపట్టిందన్నారు. దళిత,గిరిజనుల సంక్షేమం కోసం వారికి ఆర్థిక, అభివృద్ధి, అవకాశాల కోసం ఉద్యమించామన్నారు. అలాగే ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కోసం, మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడిన ఘన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐకి మాత్రమే ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కాశీం,శీలం శ్యామ్,కర్రి సురేష్, బోసు, ప్రశాంత్, తులసి రామ్, ప్రసన్న కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# రంగా అందరివాడు: లాలుపురం రాము



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: వంగవీటి మోహన రంగా కేవలం కాపు కులానికి చెందిన వ్యక్తి కాదని, అందరివాడు అని జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ ఆర్ సితారామాంజనేయులు (లాలుపురం రాము) కొనియాడారు. గుంటూరు మండలం లాలుపురం గ్రామ ఆటో సెంటర్లో మంగళవారం మండెల చిన్న వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో స్వర్గీయ వంగవీటి మోహన రంగా వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సందర్భంగా ఆయన విగ్రహానికి రాము పూల మాలలు వేసి నివాళి అర్పించారు. సందర్భంగా బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రంగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గోరంట్లలో ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గోరంట్ల గ్రామ మెయిన్ రోడ్ నందు గల శ్రీ ప్రసంన్నాంజనేయ స్వామి దేవాలయంలో గోరంట్ల మాజీ సర్పంచ్ యర్రంశెట్టి వేణుగోపాల్ ఆధ్వర్యంలో దీక్ష స్వీకరించిన స్వాములకు 41 రోజుల చద్ది కార్యక్రమం మంగళవారంతో ముగింపు సందర్భంగా అయ్యప్ప స్వామి పడిపూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి దర్మచరణ్ హజరై, స్వామి వారి విగ్రాహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వాములకు మరియు భక్తులకు చద్దిని వడ్డించారు. అనంతరం తులసి ధర్మచరణ్ మాట్లాడుతూ మాల ధరించిన స్వాములకు చద్ది ఏర్పాటు చాలా మంచి కార్యక్రమం అని తెలిపారు. నగరంలో చద్ది కార్యక్రమాలను మహా యజ్ఞంలా భావించి విజయవంతంగా నిర్వహిస్తున్నారన్నారని అభినం దించారు. శబరిమలకు ప్రయానమయ్యే స్వాములు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని , కరోన విజృంభన నేపధ్యంలో మాస్కులు, శానిటైజర్లు తప్పనిసరిగా ఉపయోగించాలని కోరారు. శబరిమలలో భక్తుల తాకిడి ఎక్కువ ఉండటంతో స్వాములకు సదుపాయాలు అరకొరగా ఉన్నాయని చిన్నారులు, వృద్ధులు జాగ్రత్తగా యాత్ర చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఎక్స్ సోప్స్ అధినేత అరుణాలచలం మాణిక్యవేల్, కంచర్ల ఆంజనేయులు, ఆతుకూరి వెంకటేశ్వర్లు , సీహెచ్ కనకారావు, యర్రంశెట్టి సూరి, పులి శివకోటయ్య, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలలో కాంద్రు శివ నాగేంద్రరావు ప్రతిభ



మంగళగిరి, మేజర్ న్యూస్: కర్నూలు డీఎస్ఏ స్విమ్మింగ్ పూల్ లో ఆంధ్రప్రదేశ్ మాస్టర్ స్విమ్మింగ్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీన జరిగిన ఆరవ స్టేట్ మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్-2023 రాష్ట్రస్థాయి పోటీలలో మంగళగిరికి చెందిన ప్రముఖ చేనేత వస్త్ర వ్యాపారవేత్త కాంద్రు శివ నాగేంద్రరావు పాల్గొని రెండు గోల్డ్ మెడల్స్, సిల్వర్, బ్రోంజ్ మెడల్స్ సాధించారు. మాస్టర్ స్విమ్మి ంగ్ అసోసియేషన్ రాష్ట్రస్థాయిలో ఐదు రకాల స్విమ్మింగ్ పోటీలు నిర్వహించింది. శివ నాగేంద్రరావు నాలుగు రకాల స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొని నాలుగు మెడల్స్ సాధించారు. కాంద్రు శివ నాగేంద్రరావు 60- 64 వయస్సు గ్రూపు(మెన్స్)లో ఐఎం 200 మీటర్ల స్విమ్మింగ్ పోటీలలో గోల్డ్ మెడల్, 50 మీటర్ల బటర్ఫ్లై స్విమ్మింగ్ పోటీలలో గోల్డ్ మెడల్, 100 మీటర్ల బటర్ఫ్లై సిమ్మింగ్ పోటీల్లో సిల్వర్ మెడల్, 100 మీటర్ల ఫ్రీస్టైల్ స్విమ్మింగ్ పోటీలలో బ్రోంజ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా మెడల్స్ సాధించిన శివ నాగేంద్రరావు పలువురు నగర ప్రముఖులు, వస్త్ర వ్యాపారవేత్తలు అభినందించారు.

# ఎస్ఆర్ఎం వర్సిటీ ఐఆర్ హెచ్ ఎస్ డైరెక్ట ర్ గా అదితి జైన్



మంగళగిరి, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలోని ఇంటర్నేషనల్ రిలేషన్స్ అండ్ హయ్యర్ స్టడీస్ (ఐఆర్హెచ్ఎస్) విభాగం నూతన డైరెక్టర్గా అదితి జైన్ నియమితులయ్యారు. ఢిల్లీకి చెందిన అదితి జైన్ ప్రాజెక్టు మేనేజ్మెంట్ స్టడీస్ లో విద్యనభ్యసించి విద్య, నైపుణ్యాభివృద్ధితో పాటు ఎడ్యుకేషన్ టెక్నాలజీ రంగాల్లో 18 ఏళ్ల పాటు విశేషమైన అనుభవాన్ని సొంతం చేసుకున్నారు. అంతర్జాతీయంగా పేరున్న సుమారు 500 కంపెనీలతో మైత్రీ సంబంధాలు కలిగిన అదితి జైన్ శ్యాంసంగ్, మైక్రోసైట్, వోడాఫోన్ ఫౌండేషన్లలో వివిధ హెూదాల్లో పని చేశారు. టైమ్స్ గ్రూప్ నకు చెందిన బెన్నెట్ యూనివర్సిటీలో ఇంటర్నేషనల్ రిలేషన్స్ అండ్ హయ్యర్ స్టడీస్ లో విశేషమైన సేవలందించారు. ఈ సంద ర్భంగా ఆమెకు బోస్టన్ యూ నివర్సిటీ నుంచి బెస్ట్ ఎడిక్ స్టార్ట్ అవార్డు కూడా లభించింది. అంతర్జాతీయంగా ఉన్న వివిధ యూనివర్సిటీలను సమన్వయం చేసుకునే సామర్థ్యం ఉన్న ఆదితి జైన్ ఏపీ ఎస్ఆర్ఎం యూనివ ర్సిటీలో డైరెక్టర్గా విధులను చేపట్టడం ఆనందదాయకమని వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా అభిప్రాయపడ్డారు.







# దేశ చరిత్రలో మైలురాయి 'ఆడుదాం ఆంధ్ర'

**మొదటి పేజీ తరువాయి** కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, శాప్ మేనేజింగ్ డైరక్టర్ హెచ్ఎం ధ్యానచంద్రా, శాప్ చైర్మన్ బైరెడ్డి సిధార్ధ రెడ్డి, శాసనమండలి సభ్యులు తలశిల రఘురాం, మర్రి రాజశేఖర్, మురుగుడు హనుమంతరావు, కే.ఎస్.లక్ష్మణ్, కల్పలతారెడ్డి, నగరపాలకసంస్థ మేయరు కావటి శివనాగ మనోహర నాయుడు, శాసనసభ్యులు మేకతోటి సుచరిత, కిలారి వెంకట రోశయ్య, అన్నబత్తిని శివకుమార్, మద్దాళి గిరిధర్, మహమ్మద్ ముస్తఫా, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, సమాచార హక్కు చట్టం కమిషనర్ శామ్యూల్ జోనథన్, అంతర్జాతీయ క్రీడాకారులు కిడాంబి శ్రీకాంత్ పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తొలుత ఆడుదాం ఆంధ్ర క్రీడలకు సంబంధించి క్రికెట్, వాలీబాల్, బాడ్మింటన్ బేసిక్, ప్రొఫిషనల్ క్రిట్స్‌ను, విజేతలకు అందించే ట్రోఫీలను పరిశీలించారు. శాప్ పతాకాన్ని, జాతీయ జెండాను ఆవిష్కరించి క్రీడా జ్యోతిని వెలిగించి, క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించి, బెలూన్లు ఎగురవేసి ఆడుదాం ఆంధ్రా 2023 క్రీడా పోటీలను ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకటించారు. సచివాలయ స్థాయిలో క్రికెట్, వాలీబాల్, బాడ్మింటన్ పోటీలలో పాల్గొనే పురుషులు, మహిళ క్రీడాకారులకు బేసిక్ కిట్స్‌ను సీఎం







అందించారు.

లయోల పబ్లిక్ స్కూల్ ఆవరణలోని క్రీడా మైదానంలో ఖో-ఖో, క్రికెట్, కబడ్డీ, బాడ్మింటన్, వాలీబాల్ మహిళా, పురుషుల టీం సభ్యులను ముఖ్యమంత్రి పరిచయం చేసుకున్నారు. ముఖ్యమంత్రి క్రికెట్ బ్యాటింగ్, బాడ్మింటన్, వాలీబాల్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు నుంచి మొదలవుతున్న ఈ క్రీడా సంబరాలు దేశ చరిత్రలోనే ఒకమైలు రాయిగా నిలబడిపోతుందని చెప్పడానికి గర్వపడుతున్నా అన్నారు. 47 రోజులపాటు ఫిబ్రవరి 10వ తేదీ దాకా ఊరూరా పండుగ వాతావరణంలో జరుగుతుందన్నారు. ప్రతి ఊర్లోనూ వ్యాయామం, స్పోర్ట్స్ వల్ల ప్రతి మనిషి ఆరోగ్యానికి ఎంత మేలు జరుగుతుందన్న విషయం ఒక అవగాహనగా ఉపయోగపడుతుందని చెప్పారు. ఆరోగ్యం సరిగా ఉండాలంటే మన జీవితాల్లో క్రీడలు ఎంతో అవసరం అని తెలియజేయడానికి వీలుకలుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి తోడుగా ఉంటూ ఆణిముత్యాలుగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగస్వాములు కావడానికి క్రికెట్‌కు సంబంధించి చెన్నై సూపర్ కింగ్స్ ముందుకొచ్చిందని చెప్పారు. సింధు కూడా ఇందులో భాగం కావడానికి ముందుకొచ్చిందని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయ స్థాయి నుంచి చూస్తే 34.19 లక్షల మంది క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. 88.66 లక్షల మంది ప్రేక్షకులుగా ఎంకరేజ్ చేసేందుకు ముందుకొచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. 1.22 కోట్ల మంది రిజిస్ట్రేషన్ చేయించుకొని మన పిల్లలకు తోడుగా ఉండేందుకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. 15 వేల సచివాలయాల పరిధిలో, ఇప్పటికే 9 వేల ప్లే గ్రౌండ్లు గుర్తించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ రాతంశెట్టి సీతారామంజనేయులు, క్రిస్టియన్ ఎఫైయిర్స్ సలహాదారులు ఫాదర్ బాలస్వామి, రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్ పర్సన్ మందపాటి శేషగిరిరావు,ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ డా. అరెమండ వరప్రసాద్ రెడ్డి, అప్కో చైర్మన్ గంజి చిరంజీవి, రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పోరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, రాష్ట్ర కృష్ణ బలిజ పూసల సంక్షేమ మరియు అభివృద్ధి కార్పోరేషన్ చైర్ పర్సన్ కోలా భవానీ మణికంఠ, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ కార్పోరేషన్ చైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్, డిప్యూటీ మేయర్లు వనమా బాల వజ్రబాబు, షేక్ సజీలా, ఆర్డీవో కె శ్రీఖర్, క్రీడాకారులు, వైఎస్సార్ సీపీ నాయకులు కత్తెర సురేష్, నూరి ఫాతిమా, చైతన్య పాల్గొన్నారు.

# జననేత జన్మదిన వేడుకలు మరిచిన నేతలు

**పదవులు పొందారు.. పైరవీలు చేశారు**

**అధికారాన్ని అడ్డుపెట్టుకుని దేవుళ్ళ సొమ్ముకు సైతం ఎగనామం పెట్టారు**

**ఎన్నికల సమయానికి కోవర్టులుగా మారి పార్టీకి వెన్నుపోటు పొడుస్తున్నారంటూ సీనియర్లు చిందులు**

**నేతల వ్యవహారశైలితో విస్మయానికి గురవుతున్న వైసీపీ శ్రేణులు**

మొవ్వ, మేజర్‌న్యూస్: ఉమ్మడి రాష్ట్రంలో జననేతగా పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జరపకపోవడంతో పార్టీ శ్రేణులు విస్మయానికి గురవుతున్నారు. ఈనెల 21వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చినప్పటికీ మండల కేంద్రమైన మొవ్వ లో మాత్రం జననేత జన్మదిన వేడుకలు నేతలు జరపకపోవడంతో పార్టీ శ్రేణులు ఒకింత ఆగ్రహం వ్యక్తం చేస్తూ విస్మయానికి గురవుతున్నారు. పదవులు పొందారు, పైరవీలు చేశారు, అధికారం అడ్డం పెట్టుకుని దేవుళ్ళ సొమ్ముకు సైతం ఎగనామం పెట్టారంటూ సీనియర్లతో పాటు గ్రామస్తులు చిందులు తొక్కుతున్నారు. పార్టీ అధికారంలో ఉంటేనే ఇలాంటి దుస్థితి తీసుకువచ్చారంటే అధికారం లేకపోతే పార్టీని భ్రష్టు పట్టిస్తారని విమర్శలు గ్రామంలో వినవస్తున్నాయి. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు తెలుగు రాష్ట్రాల్లోనే కాక ఇతర దేశాల్లో ప్రవాసాంధ్రులు ఘనంగా నిర్వహించారు. కానీ మొవ్వ గ్రామంలో జననేత జన్మదిన వేడుకలు కానరాకపోవడంతో కార్యకర్తల్లో ఆగ్రహానికి



అవధులు లేకపోతున్నాయి. చీమలు పెట్టిన పుట్టలో విష సర్పాలు చేరినట్టు పార్టీలో చేరి పదవులు పొంది, అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఇసుక, బుసకా, మట్టి వంటి సహజ సంపదను సైతం బందు వర్గాల వాటాల పేరుతో దోచేస్తున్నారని విమర్శలు గ్రామంలోనే కాక పార్టీ శ్రేణుల్లో బహిరంగంగా విమర్శలు వినవస్తున్నప్పటికిని అధిష్టానం వీరి పట్ల కినుకోవహించడంతో పార్టీకి ఇలాంటి దుస్థితి వచ్చిందని సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి కొమ్ముకాసే నేతలు ఉన్నంతవరకు ఏ రాజకీయ పార్టీ అయినా భ్రష్టు పట్టుదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. దీంతో మొవ్వ గ్రామం వైసీపీ కార్యకర్తల్లో కలవరం మొదలైంది. నాలుగున్నర ఏళ్లుగా అధికారాన్ని అడ్డుపెట్టుకుని పదవులు పొంది, పైరవీలు చేసి ఎన్నికల సమయానికి కోవర్టులుగా మారి ప్రతిపక్ష పార్టీలకు మేలు జరిగే విధంగా కుట్రలు పన్నుతున్న నేతలు పట్ల కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి నేతల్నా అందలం ఎక్కించేది అని అధిష్టానాన్ని క్షేత్రస్థాయి కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి నేతల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధిష్టానానికి గతంలో ఎన్నో పర్యాయాలు సీనియర్లు హెచ్చరించినప్పటికీ పెడచెవిని పెట్టి పెట్టిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలల్లో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మండల కేంద్రమైన మొవ్వ గ్రామ వైసిపి పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ప్రతిపక్ష పార్టీ కార్యకర్తల సైతం విస్మయానికి గురవుతున్నారు. ఇప్పటికైనా వైసీపీ అధిష్టానం మండల కేంద్రమైన మొవ్వ గ్రామ పార్టీని బలోపేతం చేసేందుకు పోరాట పటిమ గల నాయకత్వాన్ని ప్రోత్సహించాలని పార్టీ శ్రేణులు కోరుతున్నారు.

# కంచాలతో మోతతో అంగన్వాడీల నిరసన



మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్: గత 15 రోజుల నుండి సమ్మె చేస్తున్న అంగన్వాడీ వర్కర్లు మంగళవారం దీక్షా శిబిరం వద్ద తమ ఆకలి తీర్చండి అంటూ ఖాళీ కంచాలు,గారేటలతో శబ్దాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్లు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామని మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ, కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**మంత్రి రోజాకు నిరసన సెగ**

మంగళగిరిలో మంత్రి రోజాకు అంగన్వాడీల నిరసన సెగ తగిలింది.మంగళవారం నగరంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దర్శనం చేసుకున్న అనంతరం తిరిగి వెళ్తున్న సమయంలో మంత్రి రోజాకు వినతిపత్రం అందివ్వాలని అంగన్వాడీ వర్కర్లు ప్రయత్నించారు. కనీసం తమ వైపు కూడా చూడకుండా కారెక్కి వెళ్లిపోయారని వాపోయారు.సాటి మహిళలు అనే గౌరవం కూడా రోజాకు లేదని మండిపడ్డారు. వినతిపత్రం తీసుకోకుండా రోజా వెళ్లిపోవడంతో ఆమెపై ఆగ్రహం వ్యక్తంచేశారు.

# పేదల అభ్యున్నతి కోసం రంగా కృషి: ఆలపాటి

తెనాలి, మేజర్ న్యూస్: వంపీటి లక్ష్యం సాధించాలంటే సంఘటితంగా ఉండి ఆయన ఆశయిన్ని సాధించాలని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు.వంగ వీటి మోహన రంగా 35వ వర్ధంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని నందులపేట కవిరాజ పార్క్ రోడ్డులో ఉన్న వంగవీటి రంగ విగ్రహం పూలమాలవేసి నివాళులు అర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పేద బడుగు బలహీన వర్గాల వారి కోసం నిరంతరం కృషి చేశారని ఆయన జీవితమంతా పేదల కోసమే జీవించారన్నారు.ఆయన ఆశయాలను నెరవేర్చాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

**CHANGE OF NAME**

I, PATTAN SALMA w/o PATHAN IMRAN KHAN R/O 10-51, Challavaripalem Guntur- 522005, here by change my name to PATHAN SALMA w/o PATHAN IMRAN KHAN, hear after I will be knows as PATHAN SALMA to all purpose.





# సీఎం వైయస్.జగన్ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమ దృశ్యమాలిక

ఆడుదాం ఆంధ్ర ఆటల కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం గుంటూరులోని లయోలా కాలేజీ మైదానంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారు. ఇందుకోసం గుంటూరు వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని గుంటూరు జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు, క్రీడాకారులు, గుంటూరు కార్పొరేషన్ అధికారులు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని సీఎంకు బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. 47 రోజులపాటు సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఈ పోటీలు జరుగుతాయి.

గుంటూరు జిల్లా
నేటి దినపత్రిక సూర్య బ్యూరో









# ఆడుదాం ఆంధ్రా.. ఆరంభం అదిరింది

**సింగ్ నగర్ మైదానంలో ఉత్సాహంగా ప్రారంభమైన క్రీడా సంరంభం**

**మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు ఇదో గొప్ప వేదిక**

**ప్రతిభావంతులను గుర్తించి, ప్రోత్సహించేందుకు పోటీలు దోహదం**

**ఆరోగ్యకర జీవనశైలిని పెంపొందించేందుకూ వీలు**

**ఎన్‌టీఆర్ జిల్లాలో 1.17 లక్షల మంది రిజిస్ట్రేషన్**

**జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్**





**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ :** మట్టిలో మాణిక్యాలను గుర్తించి.. ఆపై వారిని జాతీయ, అంతర్జాతీయ వేదికలపై పోటీపడేలా తీర్చిదిద్దాలనే ఉన్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపకల్పన చేసిన ఆడుదాం ఆంధ్రా జిల్లాస్థాయి క్రీడా సంబరాలు క్రీడా స్ఫూర్తి తరంగాల మధ్య మంగళవారం విజయవాడ, అజిత్‌సింగ్ నగర్ మాకినేని బసవ పున్నయ్య మునిసిపల్ కార్పొరేషన్ మైదానంలో విజయవాడ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఉత్సాహంగా ప్రారంభయ్యాయి. ఆడుదాం.. ఆంధ్రా.. అందరి ఆటల క్రీడా పండగ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్, విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, అంతర్జాతీయ అర్చరీ క్రీడాకారిణి, డిప్యూటీ కలెక్టర్ వెన్నం జ్యోతి సురేఖ, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, క్రీడాకారులు తదితరులు హాజరయ్యారు. తొలుత ఎంకే బేగ్, శుభోదయ ఉన్నత పాఠశాలల విద్యార్థులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించి, అతిథులకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం శాసనసభ్యులు మల్లాది విష్ణు జాతీయ పతాకాన్ని, జ్యోతి సురేఖ వీఎంసీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆడుదాం ఆంధ్రా మస్కట్‌ను ఆవిష్కరించి.. అంతర్జాతీయ క్రీడాకారిణి జ్యోతి సురేఖ, జాతీయ క్రీడాకారులు ఆర్.రాంబాబు తదితరుల భాగస్వామ్యంతో క్రీడా జ్యోతిని వెలిగించే కార్యక్రమం జరిగింది. 2023 ఆడుదాం ఆంధ్రా క్రీడలు ప్రారంభమయ్యాయంటూ శాసనసభ్యులు ప్రకటించి, గాల్లోకి బెలూన్లు వదిలారు. జ్యోతి సురేఖ క్రీడాకారులతో క్రీడా స్ఫూర్తి ప్రతిజ్ఞ చేయించిన అనంతరం సచివాలయాలకు స్పోర్ట్స్ కిట్లను అతిథులు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్య అతిథులు ప్రసంగం అనంతరం రూ. 32 లక్షలతో ఆధునీకీకరించిన బ్యాడ్మింటన్ ఇండోర్ మైదానాన్ని ప్రారంభించి.. ఆడుదాం ఆంధ్రా క్రీడా సంబరాలను ప్రారంభించారు.

**దేశ చరిత్రలో ఎప్పుడూలేని విధంగా మెగా క్రీడల ఈవెంట్ : కలెక్టర్ ఎస్.డిల్లీరావు**

క్రీడోత్సవాల ప్రారంభం సందర్భంగా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ క్రీడల ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు, ప్రతిభను గుర్తించి మట్టిలో మాణిక్యాలను వెలికితీసి, ప్రోత్సహించే లక్ష్యంతో ముఖ్యమంత్రి దేశ చరిత్రలో ఎప్పుడూ ఎక్కడా లేని విధంగా ఆడుదాం ఆంధ్రా క్రీడా పండగను ప్రారంభించారని పేర్కొన్నారు. ఈ మెగా ఈవెంట్ డిసెంబర్ 26 నుంచి ఫిబ్రవరి 10 వరకు జరుగుతుందని.. జిల్లాలోని 605 సచివాలయాల పరిధిలో దాదాపు 1.17 లక్షల మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని.. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ విభాగాల్లో 11 వేలకు పైగా టీమ్‌లు ఆడనున్నాయని వెల్లడించారు. 15 ఏళ్లు దాటిన ఔత్సాహిక క్రీడాకారులు ఆడేందుకు ఇది గొప్ప అవకాశమన్నారు. సచివాలయం, మండల, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్రస్థాయిలో క్రీడలు జరగనున్నాయని.. మూడు వారాల పాటు సచివాలయ స్థాయిలో పోటీలు జరగనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ స్థాయి నుంచి విజేతలకు నగదు బహుమతులు ఉంటాయని.. రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా నగదు, ఇతర బహుమతుల కోసం రూ. 12 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. క్రీడాకారులను గుర్తించి, ప్రోత్సహించేందుకు ఖర్చుకు వెనకాడకుండా రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ఆడుదాం ఆంధ్రా పోటీలకు శ్రీకారంచుట్టినట్లు తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన వారికి అకాడమీల ద్వారా మంచి శిక్షణ ఇచ్చి జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో ప్రతిభా ప్రదర్శనకు వీలుకల్పించనున్నట్లు వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్న వెన్నం జ్యోతి సురేఖ వంటి క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని క్రీడాకారులు నిరంతర ప్రాక్టీస్‌తో జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పతకాలు సాధించాలని.. ఇంత మంచి కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రికి క్రీడాకారులందరి తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. క్రీడలను విజయవంతం చేసి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని కలెక్టర్ డిల్లీరావు పిలుపునిచ్చారు.

**క్రీడారంగంలో ఇదో గొప్ప మైలురాయి: శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్**

ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు రాష్ట్ర క్రీడారంగంలో గొప్ప మైలు రాయి అని శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్ అన్నారు. ఆరోగ్య ఆంధ్రాతో పాటు గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని క్రీడల ప్రతిభావంతులను గుర్తించి.. ప్రోత్సహించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ క్రీడా సంబరాలను గుంటూరులో లాంఛనంగా ప్రారంభించారన్నారు. స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని.. దాన్ని చేరుకునేందుకు క్రీడాకారులు కృషిచేయాలన్నారు. ఇందుకు అర్జున అవార్డు గ్రహీత వెన్నం జ్యోతి సురేఖను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో క్రీడలకు రాజధానిగా విజయవాడ ఉందని.. సెంట్రల్ నియోజకవర్గంలో 96 సచివాలయాల పరిధిలో 20,888 మంది రిజిస్టర్ చేయించుకున్నారంటే ఈ పోటీలు ఎంత ప్రతిష్టాత్మకమైనవో.. పెద్దవో తెలుస్తోందన్నారు. సెంట్రల్ నియోజకవర్గం క్రీడాకారులు రాష్ట్రస్థాయి విజేతలుగా నిలవాలని ఆకాంక్షిస్తున్నానని.. కార్పొరేటర్లు కీలక భాగస్వామ్యంతో క్రీడలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే విష్ణువర్ధన్ సూచించారు.

**ప్రతిభను చాటిచెప్పేందుకు ఇదో మంచి వేదిక: వన్నెం జ్యోతి సురేఖ**

అంతర్జాతీయ ఆర్చరీ క్రీడాకారిణి వన్నెం జ్యోతి సురేఖ మాట్లాడుతూ ఔత్సాహిక క్రీడాకారులు తమ ప్రతిభను చాటిచెప్పేందుకు ఆడుదాం ఆంధ్రా గొప్ప వేదిక అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన టాలెంట్ సెర్చ్ పోటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గెలుపు ఓటములు అనేవి సహజమని క్రీడాకారులు ఆసక్తితో, కష్టపడి ప్రాక్టీస్ చేస్తూ క్రీడా పోటీల్లో పాల్గొంటే విజయాలు వాటంతటవే వస్తాయని జ్యోతి సురేఖ పేర్కొన్నారు.

**శారీరక, మానసిక ఆరోగ్యానికి: మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు క్రీడలు దోహదం చేస్తాయని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. క్రీడల ద్వారా ఆరోగ్యకర జీవనశైలిని పెంపొందించుకోవాల్సిన అవసరముందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగ అభివృద్ధికి, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అమలుచేస్తున్న పథకాలను, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచించారు. క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు, ప్రతిభను గుర్తించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఓ యజ్ఞంలా ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రారంభించారని వీఎంసీ అడిషనల్ కమిషనర్ కేవీ సత్యవతి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎస్ఏ అజీజ్, విజయవాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ కేవీ సత్యవతి, డీఈవో సీవీ రేణుక, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, కార్పొరేటర్లు సుల్తానా, ఎ.విజయలక్ష్మి, ఇ.దేవి, తిరుపతమ్మ, జానారెడ్డి, వి.రమాదేవి, జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అధికారులు, నగరపాలక సంస్థ అధికారులు, వివిధ శాఖల అధికారులు, క్రీడాకారులు తదితరులు హాజరయ్యారు.

# ఎందరో అజ్ఞాత ఆటగాళ్ల క్రీడా నైపుణ్యాన్ని ఆడుదాం ఆంధ్రాతో వెలికితీసే గొప్ప ప్రక్రియ ఇది





**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఎక్కడో మారుమూల ప్రాంతంలో నివసిస్తూ విశేష ప్రతిభ ఉండి మట్టిలో మాణిక్యాల మాదిరిగా ఏ గుర్తింపు, ఆదరణకు నోచుకోని ఎందరో అజ్ఞాత ఆటగాళ్ల క్రీడా నైపుణ్యాన్ని' ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ద్వారా వెలికితీసే గొప్ప ప్రక్రియకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహనరెడ్డి శ్రీకారం చుట్టారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. మంగళవారం కృష్ణాజిల్లా పెడన నియోజవర్గం గూడూరు మండలంలోని మల్లవోలు జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడా మైదానంలో "ఆడుదాం ఆంధ్ర" జిల్లా కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ముఖ్య అతిథిగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ విచ్చేశారు. సభాధ్యక్షులుగా కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పాల్గొన్నారు. తొలుత జడ్పి హైస్కూల్ ప్రాంగణంలో సరస్వతి విగ్రహాన్నీ పూజించి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం క్రీడా పరికరాల కిట్లను పరిశీలించారు. కృష్ణాజిల్లా బ్రాండ్ అంబాసిడర్ జలక్రీడలలో జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన నాగాయలంక ప్రాంతానికి చెందిన క్రీడాకారిణి నాగిడి గాయత్రికి మంత్రి జోగి రమేష్, జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు లు శాలువా కప్పి ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రభుత్వ బడులలో చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులు ఎంతో అదృష్టవంతులన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ మనబడి, నాడు-నేడు గోరుముద్ద, అమ్మ ఒడి తదితర కార్యక్రమాల ద్వారా పాఠశాలల్లో అన్ని మౌలిక సదుపాయాలు, ప్రతి ఒక్కరూ చదువుకునేందుకు మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రతి విద్యార్థి ఏదో ఒక ప్రతిభ కలిగి ఉంటారని ఆ ప్రతిభను గుర్తించి, ప్రదర్శించి, ప్రోత్సహించే దిశగా అనేక నూతన కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం నాంది పలికినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 15,004 గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో పోటీలు నేటితో ప్రారంభం కానున్నాయని, క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్ల పంపిణీ జరుగుతున్నట్లు తెలిపారు.అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేశారన్నారు. అనంతరం కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజాబాబు సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఖేలో ఇండియా కార్యక్రమాన్ని విస్తృతంగా ఆడుదాం ఆంధ్రా అనే టైటిల్‌తో బాడ్మింటన్, వాలీబాల్, క్రికెట్, ఖోఖో, కబడ్డీ వంటి 5 క్రీడలలో ప్రతిభను చాటుకునేందుకు క్రీడాకారులకు ఇదొక చక్కని వేదికని పేర్కొన్నారు. ఆటలపై ఆసక్తి ఉన్నవారి ప్రతిభను బట్టి మండలస్థాయి, నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో పాల్గొనేందుకు అవకాశాలు లభిస్తాయన్నారు. కృష్ణాజిల్లాలో వివిధ రకాలైన క్రీడలలో 1 లక్షా 12 వేలమంది ఈరోజు వరకు ఆడదాం..ఆంధ్రా కార్యక్రమంలో పేర్లు మోదు చేసుకున్నారు. వీరిలో పురుషులు 7 వేల టీములు, మహిళలు 4 వేల టీములు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇక ప్రభుత్వ ప్రోత్సాహాల విషయంలో భారీ నగదు బహుమతిని అందచేయనున్నట్లు, అయిదు క్రీడాంశంలో బ్యాడ్మింటన్ మినహా ఒక్కొక్కఆట లో నియోజకవరంలో ప్రథమ స్థానంలో నిలిచిన విజేతలకు 35 వేల రూపాయలు, జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విజేతలకు 60 వేల రూపాయలు, రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విజేతలకు 5 లక్షల రూపాయలు ప్రభుత్వం ప్రోత్సాహక బహుమతిని అందచేస్తున్నట్లు కలెక్టర్ పి. రాజాబాబు వివరించారు. అనంతరం, మంత్రి జోగి రమేష్, జిల్లా కలెక్టర్ పి రాజాబాబులు బ్యాడ్మింటన్ వాలీబాల్, ఖో ఖో, కబడ్డి ఆటలను లాంఛనంగా ప్రారంభించారు. షటిల్ బ్యాట్మెంటన్, వాలీబాల్ ఆటలను ప్రారంభించి కాసేపు సరదాగా ఆడటం స్థానికులను విశేషంగా ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి వి.జ్యోతిబసు, జిల్లా క్రీడా ప్రాధికార ముఖ్య శిక్షకురాలు ఝాన్సీ లక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వర్ నాయక్, గిరిజన సంక్షేమ అధికారి, పెడన నియోజకవర్గ ఆడుదాం ఆంధ్రా ప్రత్యేక అధికారి ముదిగొండ ఫణి ధూర్జటి, గూడూరు ఎంపీడీవో సుబ్బారావు, తహసిల్దార్ దుర్గాప్రసాద్, గూడూరు ఎంపీపీ సంగా మధుసూదన రావు, జెడ్పిటిసి వేముల సురేష్ రంగబాబు మల్లవోలు గ్రామ సర్పంచ్ సాంబయ్య, వివిధ ఆటల పోటీలలో రిఫరీలు ఫిజికల్ డైరెక్టర్ మురళీకృష్ణ, సిద్దినేని శ్రీనివాసరావు, రవీంద్రబాబు, క్రీడాకారులు, పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







## ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**నందిగామ, డిసెంబర్ 26, మేజర్ న్యూస్:** పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, చందర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు మంగళవారం ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో కలిసి కొద్దిసేపు క్రికెట్ ఆడి, ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను పెద్ద వేదికలకు పరిచయం చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. కొందరు క్రీడల పట్ల ఆసక్తి ఉన్న ఆర్థిక పరిస్థితుల కారణంగా వెలుగులోకి రాలేకపోతున్నారని.. అటువంటి క్రీడాకారులకు ఆడుదాం ఆంధ్రా లాంటి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న టోర్నమెంట్లు సదవకాశాలు కల్పిస్తున్నాయని చెప్పారు. అదేవిధంగా క్రీడల ద్వారా గ్రామస్థాయి నుండి ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రోత్సహించటం, క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించటం జరుగుతుందన్నారు. పాఠశాలల్లో విద్యాశాఖ పీఈటీలు, పీడీలతో పాటు శాప్ కోచ్ లు, క్రీడా సంఘాలను పోటీలు సమర్థవంతంగా నిర్వహించేలా సమాయత్తం చేశారన్నారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, మున్సిపల్ కమిషనర్ జయరాం, ఎంపీపీ లు, కౌన్సిల్ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించడం జగనన్న లక్ష్యం

### ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి. కొండూరు జిల్లా పరిషత్ హై స్కూల్‌లో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జి.కొండూరు మండల ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ పాల్గొని, స్థానిక ప్రజాప్రతినిదులతో, నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో కి్రడాకారులను గుర్తించి, వారిని గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఆటలు ఆడించి, వారికీ తగిన గుర్తింపు ప్రోత్సహం ఇచ్చి, భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ నుండి అన్ని క్రీడాల్లో మన క్రీడాకారులు ఉండటమే ముఖ్య ఉద్దేశ్యంగా వైయస్. జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు మందా జక్రధర రావు, గ్రామ సర్పంచ్ మండల అరుణ, ఎంపీడీఓ అనురాధ, కో ఆప్షన్ హుస్సేన్, గ్రామ పార్టీ అధ్యక్షులు వేములకొండ విష్ణు, పంచాయతీ కార్యదర్శి బసవ లింగేశ్వర రావు,మాధవ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రాలో క్రీడాకారులు సత్తా చాటాలి

### కొండపల్లి మున్సిపాలిటీ వైసీపీ చైర్మన్ అభ్యర్థి గుంజ శ్రీనివాసు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ద్వారా క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని వెలికి తీయాలనికొండపల్లి మున్సిపాలిటీ వైసీపీ చైర్మన్ అభ్యర్థి గుంజ శ్రీనివాసు అన్నారు. ఇబ్రహీంపట్నం ఏ కాలనీ క్రీడా మైదానంలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. శరీర దారుఢ్యానికి, ఐకమత్యం పెంపొందించేందుకు క్రీడలు దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా క్రీడల్లో సత్తా చాటే అనేక మంది క్రీడాకారులకు గుర్తింపు లభిస్తుందన్నారు. గ్రామీణ క్రీడాకారులను సైతం ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని గ్రామీణ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం బ్యాటింగ్ చేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్రా క్రీడలు దేశానికే ఆదర్శం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంత ఆణిముత్యాలను రాష్ట్రానికి అందించడమే లక్ష్యంగా ఆడుదాం ఆంధ్రా క్రీడలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. ఆడుదాం ఆంధ్రా క్రీడా వేడుకలను శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు, రెవెన్యూ డివిజనల్ అధికారిని వాణిలు మంగళవారం పులిగడ్డ రెసిడెన్సీయల్ స్కూల్ ప్రాంగణంలో క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదలవుతున్న ఈ క్రీడా సంబరాలు దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. ఈ రోజు నుండి రాష్ట్ర వ్యాప్తంగా 47 రోజుల పాటు అనగా ఫిబ్రవరి 10 వ తేది వరకు ఊరూర పండుగ వాతావరణంలో క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. సంక్రాంతి వేడుకలలో యువత పెడదారి పట్టకుండా సాంప్రదాయ క్రీడా పోటీలను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించి గ్రామ స్థాయిలోని ఆణిముత్యాలను మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎంపిక చేసి ప్రపంచానికి పరిచయం చేయడం జరుగుతుందని ఈ వ్యాయామం, క్రీడల వల్ల అనారోగ్య సమస్యలు దూరం చేసేందుకు ముందు ఆలోచనతో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, నేడు యువత మధ్యం, దోమపానం వంటి వ్యసనాలకు లోను కాకుండా క్రీడలపై ఆశక్తి చూపి పోటీలలో పాల్గోనాలన్నారు. క్రీడలు సచివాలయ స్థాయి నుండి మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు జరుగుతాయని రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారిని జాతీయ స్థాయికి పంపడం జరుగుతుందన్నారు. సచివాలయ స్థాయిలోని క్రీడా కారులకు కిట్లు పంపిణీ చేయడం జరుగుతుందని క్రీడల్లో ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని, నియోజకవర్గ స్థాయిలోని 77 సచివాలయాల్లో ఆడుదాం ఆంధ్రా టోర్ని కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి తుంగల సుమతీ దేవి, జడ్.పి.టి.సి చింతలపూడీ లక్ష్మీనారాయణ, గ్రామ సర్పంచ్ దాసరి విజయ్, వైస్ ఎం.పి.పి పులిగడ్డ పిచ్చేశ్వరరావు, కళాశాల ప్రధానాచార్యులు సురేష్, పి.ఇ.టి వీర కుమార్ లతో పాటు పలువురు పాల్గోనగా అనంతరం ప్రభుత్వ డిగ్రి కళాశాలలో జరగనున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ఎం.ఎల్.ఎ సింహాద్రి రమేష్ బాబు పాల్గొని మాట్లాడారు.

# క్రీడాకారులకు ఉజ్జ్వల భవిష్యత్తు అందించే కార్యక్రమము



**గన్నవరం, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ :** ఉంగుటూరు మండలంలోని 16 గ్రామ సచివాలయంలో మంగళవారం ఆడుదాం ఆంధ్ర టోర్న్ మెంట్ ఘనంగా ప్రారంభమైనవి గ్రామ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉంగుటూరు గ్రామ సచివాలయములో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో ఎం.పి.డి.ఓ జి.ఎస్.వి శేషగిరి రావు ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించబడినవి. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లడుతూ ప్రతిభావంతులైన క్రీడాకారులకు ఉజ్జ్వల భవిష్యత్తు అందించే లక్ష్యంగా ఈ కార్యక్రమము ప్రారంభీంచినట్లు తెలిపారు. ముందు గ్రామ సచివాలయల్లో పోటీలు నిర్వహిస్తారని, అక్కడ విజయం సాదించినవారికి మండల స్టాయిలో నిర్వహిస్తారని మరల విజయం సాదించినవారికి నియోజక వర్గ స్థాయిలో నిర్వహిస్తారని తెలిపినారు. క్రీడలు ఆడటం వలన యువతీ యువకులకు మంచి ఆహ్లాదకరమైన ఆరోగ్యము సాదించ వచ్చు అని తెలిపారు. మండల అధ్యక్షులు వి.సరోజినీ క్రీడా జ్యోతిని వెలిగించి టోర్న్ మెంట్ ప్రారంభించారు. ఈ కార్యకర్మములో గ్రామ సర్పచ్ కే. వరప్రసాద్, ఎం పి టి సి సభ్యులు బి.సింహాచలం, అమీర్ భాష పంచాయతి కార్యదర్శి ఎన్. ప్రసాద్ మండల పార్టి అద్యక్షులు వింత శంకర్ రెడ్డి ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు సచివాలయ సిబ్బంది మండల కార్యాలయ సిబ్బంది వాలంటీర్లు క్రీడాకారులు పాల్గొన్నారు.

# గుడివాడ మున్సిపాలిటీలో అడుదాం-ఆంధ్రా క్రీడాపోటీలు ప్రారంభం





### జాతీయ జెండా ఎగురవేసి పోటీలను ప్రారంభించిన ఆర్డీఓ

### క్రీడాకారులను ప్రోత్సహించిన అధికారులు, వైసీపీ నాయకులు

**గుడివాడ, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా సంబరాలు గుడివాడలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో పురపాలక సంఘ స్థాయి క్రీడా పోటీలను ఆర్డిఓ పద్మావతి మంగళవారం ప్రారంభించారు. అధికారులు, వైసీపీ నేతలతో కలిసి ఆర్డీవో జాతీయ జెండాను ఎగురవేశారు. జాతీయ కోకో క్రీడాకారిని కుమారికి క్రీడాజ్యోతిని అందజేస్తూ ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ఆర్డీఓ ప్రారంభించారు. క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొంటామంటూ క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆర్డీవో పద్మావతి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రికెట్ ఆడుతూ క్రీడాకారులను ఉత్సాహపరిచారు. క్రీడలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ



పోటీలను విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని డీఎస్పీ శ్రీకాంత్ పిలుపునిచ్చారు. జనవరి 6వ తేదీ వరకు ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు జరుగుతాయని, సచివాలయాల వారీగా పోటీలు నిర్వహిస్తామని మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ తెలియజేశారు. పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకాలకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు. క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ మాజీ వైస్ చైర్మన్ పాలేటి చంటి, మాజీ సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్, వైసీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, పార్టీ నాయకులు మండలి హనుమంతరావు, ఎంవి నారాయణరెడ్డి, మాదాసు వెంకటలక్ష్మి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల భాస్కరరావు, ఇంటర్నేషనల్ కోకో రిఫరీ మడకా ప్రసాద్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ తోట శివాజీ, షేక్ బాజీ, దుడ్డు చిన్న, రేమల్లి నీలాకాంత్, మల్లిపూడి శ్రీనివాస చక్రవర్తి, జోగా నాగేశ్వరరావు, అగస్త్యరాజు కృష్ణమోహన్, సచివాలయ కార్యదర్శులు, యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వంగవీటి మోహనరంగా వర్ధంతి



## తరాలు మారినా తరగని అభిమానం

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి వంగవీటి మోహన రంగా

## నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు

**కంచికచర్ల డిసెంబర్ 26 మేజర్ న్యూస్ :** వంగవీటి మోహన రంగా వ్యక్తి కాదు శక్తి అని నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్మోహన్రావు ఉద్ఘోదించారు. మంగళవారం స్థానిక నెహ్రూ సెంటర్లో రాధా రంగా మిత్రమండలి పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రంగా 35వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పక్కన నిలబడి వారి అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి రంగా అన్నారు. మరణించి 35 సంవత్స రాల అయినప్పటికిని అతనిపై ఆదరణ పెరుగుతుంది తప్ప తగ్గలేదన్నారు. ఏ నాయకుడికి ఎంతటి ఆదరణ రాలేదన్నారు. తన చావుకు కారణమైన వారి చేత విగ్రహానికి పూలమాలలు వేయించుకొని జోహార్లు జిందాబాద్‌లు కొట్టించుకున్న ఘనత రంగాకే దక్కిందన్నారురంగాను కులం, మతం, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు గుండెల్లో పెట్టుకున్నారన్నారు. ఆయన భౌతికంగా దూరమైన కొన్ని తరాలకు స్ఫూర్తినిచ్చారని చెప్పారు. నేటికీ రంగాను దేవుడిగా ఆదరించడం ఆయన చేసిన మంచిని గుర్తుకు తెస్తుందని కొనియాడారు. ఆనాడు పేదలకు ఏ కష్టం వచ్చినా గుర్తొచ్చి ఒకే ఒక్క పేరు రంగా అని ప్రజల మనసుల్లో ఇప్పటికీ చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన అనతి కాలంలోనే వంగవీటి మోహన రంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని మీరు సెంటర్లో భారీ గా బాణా సంచా పేల్చారు. ముందుగా ఎమ్మెల్యే రంగా చిత్రపటానికి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రంగ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాధా రంగా మిత్రమండలి సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రంగా అభిమానులు పాల్గొన్నారు.

# గుడివాడ వైసీపీ కార్యాలయంలో వంగవీటి మోహనరంగా వర్ధంతి కార్యక్రమం

**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ వైసీపీ కార్యాలయంలో స్వర్గీయ వంగవీటి మోహనరంగా 35వ వర్ధంతి కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం నిర్వహించారు. రంగా చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పిస్తూ, జోహార్ వంగవీటి మోహనరంగా అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు. రంగా మన నుంచి దూరమై 35 ఏళ్లు గడిచినా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న మహోన్నతుడుగా పేర్కొన్నారు. పేద వర్గాల శ్రేయస్సుకు రంగా చేసిన పోరాటాలు ఎనలేనివన్నారు. రంగా ఆశయాలకు అనుగుణంగా సీఎం జగన్ నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం పనిచేస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు మండలి హనుమంతరావు, పాలేటి చంటి, వెంపటి సైమన్, జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి, సంచార జాతుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సయ్యద్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్, మహిళా విభాగ అధ్యక్షురాలు మాదాసు వెంకటలక్ష్మి, బీసీ సెల్ అధ్యక్షుడు నైనవరపు శేషుబాబు, సోషల్



మీడియా సెల్ జిల్లా కో కన్వీనర్ తోట రాజేష్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల భాస్కరరావు, వీరిశెట్టి నరసింహారావు, మురళి, అగస్త్యరాజు కృష్ణమోహన్, కొంకితల ఆంజనేయ ప్రసాద్, జోగా నాగేశ్వరరావు, క్రాంతి శ్రీనివాసరావు, వెంపల అప్పారావు, అల్లం రామ్మోహనరావు,మామిళ్ళ ఎలీషా, ఆత్తాటి సాల్మాన్ రాజు, వంగలపూడి కనక బాబు, సిద్దాబత్తుల నీలవేణి,పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు..

## వంగవీటి మోహన్ రంగా ఆశయాలను నెరవేరుస్తాం



**గుడివాడ మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల పోరాట యోధుడు వంగవీటి మోహన రంగా అని, ఆయన ఆశయాల సాధనకు కృషి చేస్తామని టీడీపీ ఇంఛార్జి వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఏజీకే స్కూల్, ఎరుకపాడు, బేతావోలులలో రంగా విగ్రహాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వెనిగండ్ల మంగళవారం పూలమాలలు వేసి, ఘన నివాళి అర్పించారు. బైపాస్ రోడ్డులోని పార్టీ కార్యాలయం నుంచి 350 బైక్ లతో ర్యాలీగా వెళ్లి రంగా వర్ధంతి కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జనసేన పార్టీ ఇంఛార్జి బూరగడ్డ శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ ఈ కార్యక్రమంలో పాల్గొని రంగాకు నివాళి అర్పించారు. అనంతరం అట్లూరి బసవ పున్నయ్య కళ్యాణ మండపంలో సభ నిర్వహించి 4వేల మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా భౌతికంగా మన నుంచి దూరమై 35 ఏళ్లు గడుస్తున్నా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పంద్రాజు సాంబశివరావు, కంచనపల్లి సుబ్రహ్మణ్యం, నల్లగాంచు రాంబాబు, సుంకర గాంధీ, కదం శ్రీను, సమ్మెట బ్రహ్మాజీ, మానం రమేష్, అల్లాడ శ్రీనివాస్, పోలాసీ ఉమా మహేశ్వర రావు, మాణిక్యాల రావు, మల్లేశ్వరారావు జోగుల నాయుడు, నిమ్మగడ్డ సింహాద్రి, రాజా వేణు పొన్నూరు రామకృష్ణ మాజీ పరిషత్ మాజీ చైర్మన్ సాయన పుష్పవతి, సాయన ప్రసాద్, జనసేన నాయకులు పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వేమూరి త్రినాథ్ పట్టణ ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, సీనియర్ నాయకులు పాలంకి సారధి, బుడమా రాజు, సందు పవన్, పేర్ని జగన్ వడ్డే గిరి, నోబుల్ నాయుడు గుడివాడ రూరల్ టీడీపీ అధ్యక్షులు వాసే మురళి, గుత్తా చంటి, చెముటూరి రాజశేఖర్, వడ్డాది నాగరాజు, గోపాలస్వామి, బొంబాయి శీను, షేక్ ఇబ్రహీం, గద్దం ప్రకాష్ దాస్, అంగడాల వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి మోహన రంగా, కోమటి భాస్కర రావుల వర్ధంతి



**జి కొండూరు మేజర్ న్యూస్ :** కొండపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో స్వర్గీయ మాజీ శాసనసభ్యులు కోమటి భాస్కరరావు "29" వ వర్ధంతి, అలాగే కొండపల్లి స్టేషన్ సెంటర్ లో స్వర్గీయ మాజీ శాసనసభ్యులు వంగవీటి మోహనరంగా "35 " వ వర్ధంతి,వారి ఇద్దరి వర్ధంతుల కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగినవి. ఈ కార్యక్రమం లో ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొర్రా కిరణ్ స్థానిక నాయకులు, వారి అభిమానులతో కలసి పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు బొర్రా కిరణ్ మాట్లాడుతూ, స్వర్గీయ కోమటి భాస్కరరావు సమితి అధ్యక్షుని గా,శాసనసభ్యులు గా, ఏపీ రాష్ట్ర మార్కెఫెడ్ చైర్మన్ గా ఈ రాష్ట్రానికి, ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు చేసారని కొనియాడారు.అలాగే వారు శాసన సభ్యులుగా గా వున్న సమయంలో బాలురు,బాలికలు కలిసి సరి ఐనా వసతులు లేక ఓకే హై స్కూల్ తో పడుతున్న అవస్థలను చూసి చలించి, కొండపల్లి లో అప్పటికే పి టి పి ఎస్ ట్రయినింగ్ ఇన్ స్ట్యూట్ ఆదీనంలో వున్న భవనాలలో బాలికలకు వేరు గా జిల్లా పరిషత్ పాఠశాల ను ఏర్పాటు చేయాలని నిర్ణయిస్తు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర ప్రభుత్వం తో పోరాడి ఆనాటి జెన్కో యాజమాన్యాన్ని ఒప్పించి ఆ భవనాలలో బాలికల ఉన్నత పాఠశాల ఏర్పాటు చేయటం ఇప్పటికి ఈ ప్రాంత ప్రజలు మరువలేదు అని అన్నారు.వారు మాకు కాంగ్రెస్స్ పార్టీ కి ఆదర్శప్రాయుడని, వారిని ఆదర్శంగా తీసుకోని ఈనాటి ప్రజాప్రతినిధులు, నాయకులు నడుచుకోవాలన్నారు.అలాగే స్వర్గీయ మాజీ శాసనసభ్యులు వంగవీటి మోహనరంగా సేవలు మరువలేనివి అని అన్నారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పీసీసీ కార్యదరిశి పోతురాజు ఏసు దాస్,కఠారి ఉమా,మాజీ పంచాయతీ మెంబెర్ కరిమికొండ బాలాజి,చిన్నంశెట్టి కోటేశ్వరరావు,డీసీసీ ప్రధాన కార్యదరిశిలు దార్ల అక్కల నాగేంద్ర ప్రసాద్,మునిసిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చెరుకు ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.



## విన్నికి ఘన సన్మానం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన కొక్కిలిగడ్డ విన్ని నాయుడుని శ్రీరామ వేల్ఫేర్ సోసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో దుసాలువా, పూల మాలలతో ఘనంగా సత్కరించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈ నెల 18,19 వ తేదిలలో పెనమలూరులోని బ్లూమింగ్ డెల్ ఇంటర్ నేషనల్ స్కూల్‌లో రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ కాంపిటేషన్‌లో స్కూల్ గేమ్స్ పెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో నాగాయలంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కొక్కిలిగడ్డ విన్ని నాయుడు 100 మీటర్ల ఫ్రీ సైల్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించడంతో జనవరి 2 వ తేదిన ఢిల్లీలో జరిగే పోటీలలో పాల్గోనాల్సి ఉంది. మంగళవారం శ్రీరామ వేల్ఫేర్ సోసైటీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వెల్ఫేర్ సోసైటీ కన్వినర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, న్యాయవాది దామెర్ల నాగరాజులు చేతుల మీదుగా ఘనంగా సత్కరించి ఢిల్లీ వెళ్ళేందుకు ఖర్చుల నిమిత్తం 5 వేల రూపాయలను బహుకరించి మాట్లాడారు. దివిసీమ పేరు ప్రఖ్యాతలను రాష్ట్ర, జాతీయ స్థాయిలలో క్రీడల్లో మొదటి స్థానంలో నిలిచేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, ఎం.పి.టి.సి సభ్యులు బొప్పన బాణు, తోట ఆంజనేయులు, తేళ్ళ బాబు, గుడివాక రామాంజనేయులు, బొంతు ప్రకాష్, తుంగల నరేష్, పప్పుశెట్టి శ్రీను, సాయి భార్గవ, రోహిత్, రాజేష్, అడపా ప్రభాకర్‌లతో పాటు పలువురు పాల్గోని సత్కరించారు.

## రక్షణ కుమార్ ఆధ్వర్యంలో స్పందనలో క్రిస్మస్ వేడుకలు



**గన్నవరం, డిసెం బర్ 26, మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా గన్నవరంనకు చెందిన ప్రభుత్వ రిటైర్డ్ ఉపాధ్యాయులు పెదముత్తేవి మోషే కుమారుడు, అమెరికాలో ఐ.టి సీనియర్ మేనేజర్‌గా ఉద్యోగం చేస్తున్న రక్షణ కుమార్ సహకా రంతో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో స్పందన మానసిక వికాస కేంద్రంలో మంగళవారం క్రిస్మస్ పండగ పురస్కరించుకొని బాలలకు స్వీట్లు, కేకులు, డ్రింక్ అందించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ మాట్లాడుతూ.. రక్షణ కుమార్ అమెరికాలో ఉన్నతమైన స్థానంలో స్థిరపడి తమ భారతదేశ గడ్డను మరవ కుండా సహాయం చెయ్యడం అంటే మంచి దాతృత్వానికి నిదర్శనమని రజిత వెంకట్ అన్నారు. గతంలో కూడా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చేస్తున్న సేవా కార్యక్రమాల్లో సహకారం అందించారని, భవిష్యత్తులో కూడా భగవంతుడు మంచి ఆశీస్సులు ఇవ్వాలని తద్వారా మరిన్ని సేవలు చెయ్యాలని రజిత వెంకట్ ఆకాంక్షించారు. రక్షణ కుమార్ నిరంతరం ఎంతో మందికి సహాయం చేస్తున్న విశాలమైన హృదయమని, ఇలాంటి గొప్ప వ్యక్తులు వలన ఈ సమాజం మనుగడ ఇలా అయిన ఉందని రజిత వెంకట్ అన్నారు. రక్షణ కుమార్‌కి రజిత వెంకట్ హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..

## మరపురాని ప్రజానేత వంగవీటి మోహన్ రంగా



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు అండగా నిలిచి ఎన్నో విశేష సేవలందించిన పోరాట యోధుడు దివంగత నేత వంగవీటి మోహన్ రంగా 35వ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు.మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ పిలుపుమేరకు మైలవరం పట్టణంలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగవీటి మోహన్ రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జోహార్ రంగా అంటూ నినదించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. వైఎస్సార్సీపీ నాయకులు మాట్లాడుతూ రంగా సేవలను రాజకీయ నేతలు కొనియాడారు. ఆయన చనిపోయి దశాబ్దాలు గడిచినా మరపురాని ప్రజానేత రంగా అని పలువురు వక్తలు కీర్తించారు. నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణత్యాగం చేసిన రంగా మహనీయుడని పేర్కొన్నారు. ప్రజల గుండెల్లో రంగా శాశ్వతంగా నిలిచిపోయారని పేర్కొన్నారు.

# వినదాయకం..వినోదాత్మకం

**-నంది నాటకోత్సవం**

**-కళాత్మక నాటికల ప్రదర్శన**

**-సమాజ హితాన్ని బోధిస్తున్న సందేశాత్మక నాటికలు**

**-కళాకారులకు విశేష వసతుల కల్పన**















గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు బలిజేపల్లి లక్ష్మీకాంతం కళావేదిక (శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరం) లో ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర, టీవీ నాటక రంగ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న నంది నాటకోత్సవాలు మంగళవారానికి నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఈ ప్రదర్శనలు పౌరాణిక కథాంశాలు, సాంఘిక, సామాజిక అంశాలతో విజ్ఞాన వినోదాల సమ్మేళనంగా ప్రదర్శిత మయ్యాయి. బాల, యువ నటీ నటులు కూడా దశాబ్దాల నటనానుభవం వున్న నటులతో పోటీగా మంచి నటనానుభవాన్ని రంగరించి తమ నటనా ప్రతిభను ప్రదర్శించారు. ప్రేక్షకులు హాస్య, కరుణ రసాత్మక సన్నివేశాల సమయంలో ప్రతిస్పందిస్తూ, కరతాళ ధ్వనులతో, కేరింతలతో ఉత్సాహ పరచారు. కొందరు కుటుంబ సమేతంగా వచ్చి ప్రదర్శనలు తిలకించటం కనిపించింది.

1.సీతాకల్యాణం పౌరాణిక పద్యనాటకం! సీతాకల్యాణం పౌరాణిక పద్య నటకం మంగళవారం నాటి తొలి ప్రదర్శన. నాగశ్రీ రచనకు అన్నెపు దక్షిణామూర్తి దరశకత్వం వహించారు. శ్రీ సీతారామంజనే నాట్యమండలి కాకినాడ వారు ఈ నాటకాన్ని ప్రదర్శించారు. రామాయణంలోసీతా కల్యాణం జరిగిన నేపథ్యంలో నాటకం రూపొందింది. విశ్వామిత్రుడు రామలక్ష్మణులను యాగ సంరక్షణ కోసం తీసుకు వెళ్లటం, అక్కడ రాక్షస సంహారం అయిన తరువాత మిథిలకు సీతా స్వయం వరానికి బయలు దేరటం లాంటి సన్ని వేశాల కల్పన బాగుంది. దీనితో పాటు సీతా స్వయంవరానికి బయలు దేరుతున్న లంకాధిపతిని నారదుడు తెలివిగా అడ్డుకుని లోకక్షేమం కోసం అడ్డుకుని ఆపటం లాంటి సన్నివేశాల కల్పనలో నాటకీయత బాగుంది.

2. తథాబాల్యం బాలల నాటిక: రెండో ప్రదర్శన కథనం క్రియేషన్స్, క్రాంతి కాన్వెంట్ హైస్కూల్ కొండపల్లి వారు ప్రదర్శించిన నాటిక తథాబాల్యం. అమ్మ సెంటి మెంట్ను, నేటి బాలల్లో సాంకేతిక పర్జ్ఞనం మీద వున్న ఆసక్తిని సమ్మిళితం చేసి కవి పీఎస్ఎం రచన, దర్శకత్వాలలో ప్రేక్షకుల ముందుకొచ్చిన నాటిక ఇది. ఓ విద్యార్థి కల నేపథ్యం ఈ నాటిక ఇతివృత్తం. డోరేమాన్ లాంటి ఒక బొమ్మ రోబోను తయారు చేసి దానికి మరణించిన తన తమ్ముడు డుంబు పేరు పెట్టి డుంబు కోసం రోదిస్తున్న తల్లిని ఆబొమ్మతో ఓదార్చటం తదితర సనినవేశాలలో బాలలు మంచి నటనను కనబరచారు. తల్లిబిడ్డ కోసం రోదించే సన్నివేశాలు ప్రేక్షకుల చేత కంటతడి పెట్టించాయి. బొమ్మను తయారు చేసిన హర్ష ఫ్రెండ్స్ తోనూ కలిసిపోయి ఆడుతూ పాడుతూ కాలం గడిపేస్తున్న ఆ బొమ్మ సమాజంలో పెద్దలకొక నీతి, చిన్నలకొక నీతిలా పరిస్థితులుండటం చూసి తట్టుకోలేక పోతుంది. పిల్లలకు బుద్ధిచెప్పాల్సిన పెద్దలు తప్పుదోవలో నడవ కూడదని సందేశమిచ్చింది ఈ నాటిక.

3.ది ఇంపోస్టర్స్ (అంతా నిజమే చెబుతారు) నాటిక: ఈ నాటకానికి జె.బి.ప్రీస్ట్లీ రచన యాన్ ఇన్స్పెక్టర్ కాల్స్ ప్రేరణ.

ఇది ఒంటరిగా జీవనాన్ని సాగించే ఒక మామూలు ఆడపిల్ల కథ. పదిమంది కోసం ప్రశ్నించడమే అలవాటు చేసుకున్న ఒక పువ్వంటి ఆడపిల్ల జీవితంలోకి ధనవంతుల క్రౌర్యం, వంచన, హింస ఎలా ప్రవేశిస్తాయో, వాటి ప్రభావంగా ఆ ఆడపిల్ల జీవితం ఎలా ముగిసిపోయిందో తెలియజేసే విషాద గాథ. ప్రీస్ట్లీ రచనలోని మూలాన్ని మాత్రం తీసుకుని మన భారతీయ తెలుగు జీవితాలకు అన్వయించటం ఈ నాటిక ప్రత్యేకత. అలకనంద అనే ఆడపిల్ల కుటుంబం నివాసం ఉన్న చోట ఒక పెద్ద మాల్ కట్టేందుకు ప్రభుత్వం ఒక పెట్టుబడిదారుడికి అనుమతి ఇచ్చింది. కుటుంబంలోని ప్రతి వ్యక్తికీ ఉద్యోగం ఇస్తాననే హామీతో అతను అక్కడ మాల్ నిర్మిస్తాడు. అయితే చదువుకున్న వాళ్లకీ, చదువులేని వాళ్లకీ కూడా సెక్యూరిటీ గార్డులుగానే ఉద్యోగాలు ఇస్తాడు. జీతాలు పెంచడు. జనాన్ని పోగుచేసి అతను చేస్తున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తుంది అలకానంద. దాని ఫలితంగా ఉద్యోగంకోల్పోయింది. విషాదానిక గురిఅయింది. మిత్రా క్రియేషన్స్ హైదరాబాద్ వారు ఎన్.ఎమ్.బాషా రచించన, ఆకురాతి భాస్కరాచారి దర్శకత్వంలో రూపొందిన ఈ నాటికను ప్రదర్శించారు.

4. ఇంకానా? నాటిక: ఇది కళాశాల, విశ్వవిద్యాలయ విభాగ నాటిక. యంగ్థియేటర్ ఆర్గనైజేషన్, సిద్ధార్థ మహిళాకళాశాల విజయవాడ విద్యార్థులు ప్రదర్శించిన నాటిక ఇది. యువతరం నాటక రంగంలో రాణిస్తున్న తీరును తెలియచెప్పిందీనాటిక. ఆచారం పేరుతో అనైతికత, అసమంజసత్వం, అన్యాయం, రకరకాల రూపాల్లో స్వార్థ, సంకుచిత, అమానవీయ శక్తుల రూపాల్లో ప్రపంచ వ్యాప్తంగా స్త్రీమూర్తులను వేధిస్తున తీరును చూపించింది ఈ ప్రదర్శన. అయితే సమాజం అభివృద్ధి చెందిందని ఇకపై ఇలాంటి దుర్మార్గాలకు చరమ గీతం పాడాలని ప్రబోధించిందీనాటిక. శ్రీశ్రీ గీతంలోని ఇంకానా ఇకపైసాగదు%"ా% అనే గీత పాదాన్ని తీసుకుని అంతే అభ్యుదయ భావాలతో ఎస్ఎస్ నారాయణ బాబు రచనకు వాసు దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకొచ్చింది ఇంకానా.

5. ఆస్తికలు చీపిన్నమనేని మృత్యుంజయ రావు రచనకు నాయుడు గోపీ దర్శకత్వంలో గంగోత్రి పెదకాకాని వారు ఈ నాటికను ప్రదర్శించారు. ఆస్తులు సమకూర్చుకోవడం డబ్బులు పోగేసుకోవడం సమస్త జీవజాలంలో మనిషికొక్కడికి మాత్రమే ఉన్న విపరీత లక్షణం. ఇది అవాంఛనీయం, ప్రకృతి విరుద్ధమని చాటి చెప్పిన నాటికక ఇది. రమణ కథ ఆధారంగా ఈ నాటిక రూపుదిద్దుకుంది. బ్రతికినంతకాలం ఆస్తులు పోగెయ్యడమే లక్ష్యంగా బ్రతికిన బసవయ్యకు చచ్చి దెయ్యమయ్యాక గానీ తన జీవితం ఎంత నికృష్టమైందో అర్థం కాలేదు. తన పిల్లలు కూడా తనలాగే ఆస్తుల కోసం వెంపర్లాడటం చూసి....బసవయ్య ఆత్మ ఎంత క్షోభ పడిందో ఆసక్తికరంగా నాటికలో కనిపించింది.

6. శ్రీకృష్ణ – కమలపాలిక" పద్యనాటకం

మంగళవారం ప్రదర్శనలు పద్య నాటకంతో ప్రారంభమై పద్యనాటకంతో ముగిసాయి. మధ్యలో సాంఘిక సామాజిక అంశాలతో కూడిన ప్రదర్శనలు చోటుచేసుకుని అందరినీ అలరించాయి. కర్నూలు లలితకళా సమితి వారు పల్లేటి లక్ష్మీకులశేఖర్ రచనకు పత్తి ఓబులయ్య దర్శకత్వం వహించిన ఈ నాటకాన్ని ప్రదర్శించారు. భారత కథ ఆధారంగా రచించిన నాటకం ఇది కమలపాలిక (హిడింబి) భీముని వరించటం, ఘటోత్కచుని జననం ఘటోత్కచుడు, కమలపాలిక యుద్ధ సమయంలో పాండవులకు అనుకూలంగా శ్రీకృష్ణుడి పథకానుసారం వుండి ప్రాణాలను సహితంత్యాగం చెయ్యటం లాంటి వీరోచిత సంఘటనలు నాటకానికి సొబగులద్దాయి.

# న్యాయవాదులు ఉద్యమాలు చేస్తుంటే స్పందించకపోవడం విచారకరం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ప్రజా వ్యతిరేక చీకటి చట్టం, ఆంధ్రప్రదేశ్ గత 15 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు విధులు బహిష్కరించి ఉద్యమాలు చేస్తుంటే, కోర్టులలో కేసుల ప్రతిస్పందన ఏర్పడితే రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించకపోవడం విచారకరమని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. మంగళవారం మచిలీపట్నంలో విలేకరుల సమావేశంలో బాలాజీ మాట్లాడుతూ ఎందరో న్యాయం నిపుణులు మేధావులు తిరస్కరించిన ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను ఏకపక్షంగా ఏ విధమైన చర్చ లేకుండా అసెంబ్లీలో ఏకగ్రీవంగా చట్టాన్ని చేయటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ చట్టం భారత రాజ్యాంగంకు విరుద్ధంగా ఉందని బాలాజీ అన్నారు. 500 పైగా న్యాయస్థానాల్లో పరిష్కారం చేయలేని సివిల్ తగాదాలను, న్యాయ శాస్త్రం పై పరిజ్ఞానం లేని 28 మంది జిల్లా స్థాయి అధికారులు పరిష్కారం చేస్తారని చెప్పటం సరైనది కాదని బాలాజీ అన్నారు. నూతన చట్టంలో సెక్షన్ 38 ప్రకారం సివిల్ కోర్టు పరిధిలో తొలగించి, ప్రభుత్వం నియమించే విచారణ అధికారి అధికారి నిర్ణయంపై సవాల్ చేయడానికి హైకోర్టుకి వెళ్లాలని నూతన చట్టంలో పొందుపరచడం వల్ల ప్రజలకు మరింత ఆర్థిక భారం పడుతుందని, న్యాయం దూరం అవుతుందని బాలాజీ అన్నారు. ప్రజల కోసం చేస్తున్న న్యాయవాదులు ప్రజా ఉద్యమంలో అనేక రకాలుగా తమ నిరసనను వ్యక్తం చేస్తున్న, ఎమ్మెల్యేలు ఎంపీలు పెదవి విప్పకపోవడం వారి యొక్క అసక్తిని తెలియజేస్తుందని బాలాజీ పేర్కొన్నారు. తక్షణమే త్రీ మంత్ కమిటీని ఏర్పాటు చేసి నూతన చట్టంపై రివ్యూ నిర్వహించి కొత్త చట్టాన్ని రీకాల్ చేయాలని బాలాజి డిమాండ్ చేశారు. ఈ ప్రజా ఉద్యమానికి ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే రోజులలో బ్యాలెట్ రూపంలో ప్రజలు తమ నిర్ణయాన్ని తెలియజేస్తారని బాలాజీ తెలిపారు. నూతన చట్టం వల్ల ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ నాయకుల కనుసన్నలలో అధికారులు పనిచేస్తారని బాలాజీ అన్నారు. ఇప్పటికే 41 సిఆర్‌పిసి ద్వారా క్రిమినల్ చట్టానికి తూట్లు పొడిచారని, ఇప్పుడు సివిల్ చట్టాలకి తూట్లు పొడుస్తున్నారని బాలాజీ అన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలోని లేని చట్టాన్ని ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటు చేయటం కేవలం భూకబ్జాదారులకి రాచబాట వేయటమేనని బాలాజీ హెచ్చరించారు. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి న్యాయవాదులు విధులు బహిష్కరణకు పరిష్కారం చూపాలని, చట్టాన్ని నిలుపుదల చేసి పేద మధ్యతరగతి ప్రజలను వారి హక్కులను కాపాడాలని బాలాజీ డిమాండ్ చేశారు.

## వంగవీటి రంగాకు నివాళులర్పించిన ఎమ్మెల్యే



**నందిగామ, డిసెంబర్ 26, మేజర్ న్యూస్:** పట్టణంలో స్వర్గీయ వంగవీటి మోహన రంగా 35 వ వర్ధంతిని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అనాసాగరంలోని రంగా విగ్రహానికి, గాంధీ సెంటర్ లో వంగవీటి చిత్రపటానికి శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం గాంధీ సెంటర్ లో వైసీపీ నేత పారుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో రంగా వర్ధంతిని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా ప్రజా నాయకుడు అని తెలిపారు. పేదలకు అండగా ఉండాలనేదే దివంగత నేత రంగా ఆశయమని, రంగా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. వంగవీటి రంగా ఇంకా ప్రజల గుండెల్లో బతికే ఉన్నారని కొనియాడారు. వంగవీటి రంగా ఖ్యాతిని చూసి ఓర్వలేక ఒక పార్టీ కుట్ర పన్ని మట్టు బెట్టి నేడు ఆ పార్టీ వారే ఆయనకు దండలేసి దండం పెడుతున్నారని, రంగా హత్యకు ఏ పార్టీ కారణమో ప్రజలందరికి తెలుసన్నారు. వంగవీటి రంగా చనిపోయి 35 సంవత్సరాలైనా ఆయనను ఇప్పటికీ ప్రజలు కీర్తిస్తున్నారంటే.. అది ఆయన గొప్పతనమని తెలిపారు. గాంధీ సెంటర్ వంగవీటి రంగా విగ్రహాన్ని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రంగా అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లకు మరమ్మత్తులు



**జగ్గయ్యపేట 'డిసెంబర్ 26 మేజర్ న్యూస్ :** నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రహదారులకు ఆర్.అండ్.బి అధికారులు విస్తృతంగా మరమ్మతుల పనులు చేపట్టారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, అలాగే భారీ వాహనాల రాకపోకలతో పలు రహదారులపై గుంతలు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ఆదేశాల మేరకు



అధికారులు తారుతో నియోజకవర్గ వ్యాప్తంగా గుంతలు పూడ్చేందుకు మరమ్మత్తు పనులు చేపట్టారు. జగ్గయ్యపేట పట్టణంతోపాటు చిల్లకల్లు నుండి వత్సవాయి వరకు ఏర్పడ్డ గుంతలను ఇప్పటికే పూర్తి చేయడం జరిగింది. జనవరి అఖారులోపు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గుంతాలు పూడ్చడం జరుగుతుంది.

## అంగన్వాడీ ధర్నాకు మద్దతు తెలిపిన ప్రజా సంఘాలు



**జగ్గయ్యపేట డిసెంబర్ 26 మేజర్ న్యూస్ :** అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో 15వ రోజు మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీలకు ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోటా కళ్యాణ్ ఎన్టీఆర్ జిల్లా డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం కుటుంబరావు లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలను నిర్వీర్యం చేయటానికి ప్రయత్నం చేస్తుందని, అంగన్వాడీలకు వెళ్లే పేద, వ్యవసాయ కార్మిక సంఘం, నివాస ప్రాంతాలు, పట్టణ మురికివాడల్లో నివసించే వారి పిల్లలే ఎక్కువగా ఉన్నారని, అంగన్వాడీల ఏర్పాటు అనేది రక్తహీనతను నివారించి, పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికి ఆహారాన్ని అందించే లక్ష్యంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇటువంటి కేంద్రాలపై జగన్మోహన్ రెడ్డి తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తానన్న హామీని అమలు చేయాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని, అంగన్వాడీలకు వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ లు కల్పించాలని, ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ కమల, ప్రజాసంఘాల నాయకులు కోట కృష్ణ, జె వెంకటరావు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాము, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు సువర్చల, విశాలాక్షి, నాగచంద్రిక,ఉమారణి, లీలామని, శేఖరాణి, అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## భూ యాజమాన్య హక్కుల చట్టం తక్షణమే రీకాల్ చేయాలి




**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ప్రజల హక్కులను హరించే ఏపీ భూ యాజమాన్య హక్కుల చట్టం తక్షణమే రీకాల్ చేయాలని మచిలీపట్నం జిల్లా బార్ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ నూతన చట్టం ఏకపక్షంగా రాత్రికి రాత్రి తీసుకురావడంతో దీన్ని చీకటి చట్టంగా అభివర్ణించారు. సివిల్ కోర్టు యొక్క పరిధిని తగ్గిస్తూ ప్రజల భూమి యాజమాన్యాన్ని నిర్ణయించే హక్కు ప్రభుత్వంచే నియమించిన అధికారికి అప్పగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆ ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రశ్నించాలంటే ప్రజలు హైకోర్టుకు వెళ్లాలనే నిబంధన ఆ చట్టంలో పెట్టడం వల్ల న్యాయం ప్రజలకు అందుబాటులో లేకుండా పోతుందని పేర్కొన్నారు. ఇప్పటికే 41ఎ నోటీసు ద్వారా క్రిమినల్ కేసులలో వృత్తిని కోల్పోయిన న్యాయవాదులు నూతనంగా ఏర్పాటు చేసిన ఏపీ టైటిలింగ్ యాక్ట్ జీ.వో.512/23 వలన సివిల్ కోర్టు పరిధి కూడా పూర్తిగా తగ్గిపోతుందని తెలియజేశారు. తద్వారా న్యాయ వ్యవస్థ యొక్క పవిత్రతను కోల్పోతామని)న్యాయ వ్యవస్థను దెబ్బతీసే విధంగా వైసిపి ప్రభుత్వం ఈ విధమైన చీకటి చట్టాలు తీసుకురావడం అన్యాయమని పేర్కొన్నారు. తక్షణమే ఈ సమస్యను టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో దీనికి పరిష్కారం మార్గం చూపిస్తామని హామీ ఇచ్చారు.

## అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి



**నందిగామ, డిసెంబర్ 26, మేజర్ న్యూస :** మండలంలోని కంచల గ్రా మం నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు వీరింకి వీరాస్వామిన్ పేర్కొన్నారు. ఎన్నోసార్లు ఈ ఇసుక రవా ణాపై సంబంధిత ఆర్డిఓకి కంచల గ్రామం తరపున వినతిపత్రం ఇచ్చామని, అయినా ఆర్డీవో కనీసం పరిశీలన కూడా వచ్చిన సందర్భాలు లేవని తెలిపారు. నందిగామ మండలంలో ఇసుక క్వారీలు ప్రభుత్వం ఏ,ఏ గ్రామాల్లో ఎన్ని రీచ్ లకు అనుమతులు ఇచ్చారో ఆర్టిఏ కింద సమాచారం తీసుకుని ఉన్నామని, ప్రభుత్వం ఇచ్చిన ఇసుక రీచ్‌లలో కంచల ఇసుక రిచ్ క్వారీ లేదని, అయినా కంచల గ్రామ పరిధిలో ఇసుక తవ్వకాలు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హాయంలో నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఎన్ హెచ్ 9నుండి కంచల మీదుగా తుర్లపాడు వరకు తారు రోడ్డు నిర్మించారని ఇప్పుడు ఆ రోడ్డు పూర్తిగా ఇసుక అధిక లోడు లవల్ల సుమారుగా ఒక్కొక్క లారీ 50 టన్నులు పైగా లోడు వేస్తున్నారని దానివలన కంచల రోడ్డు పూర్తిగా నాశనం అయిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికా రులు స్పందించి ఇసుక ఆక్రమ రవాణాను అరికట్టాలని పెండ్యాల రీచ్‌అనుమతి ప్రకారం పెండ్యాల రోడ్డుకుండ లారీలు వెళ్లాలని లేకపోతే కంచెల గ్రామ ప్రజలు అందరం కలిసి అడ్డుకుంటామని వీరాస్వామిన్ అధికారులుకు తెలిపారు.

## రంగా వర్ధంతి సందర్భంగా జనసేన ఆధ్వర్యంలో భారీ అన్నదానం





**నందిగామ, డిసెంబరు 26, మేజర్ న్యూస్:** నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో విజయవాడ తూర్పు మాజీ శాసన సభ్యులు వంగవీటి మోహన రంగరావు 35వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని గాంధీ సెంటర్‌లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నియోకవర్గ సమన్వయ కర్త తంబళ్లపల్లె రమాదేవి మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల, ప్రజల అభ్యున్నతి కొరకు రంగా ఎనలేని కృషి గావించారు అని వారి యొక్క అడుగు జాడల్లో అన్ని వర్గాల యువత అలాగే జనసేన పార్టీ కూడా నడుస్తుంది అని అన్నారు. అనంతరం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం రమాదేవి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ తోర్లికోండ సీతారామయ్య, నాయకులు పూజారి రాజేష్, కామిశెట్టి వెంకటేశ్వరరావు, 20వ వార్డ్ కౌన్సిలర్ తాటి కృష్ణ, టౌన్ ఇంఛార్జి తాటి శివ కృష్ణ, నందిగామ పట్టణ ఉపాధ్యక్షులు కొమ్మవరపు నరసింహ స్వామి, వీర మహిళా విభాగం నాయకురాలు మేకపోతుల లక్ష్మీ యాదవ్, చలమల ఆదిలక్ష్మి, ఆవుల పార్వతి, తెప్పలి కోటేశ్వరరావు, పోలిశెట్టి వెంకటేష్, నందిగామ రూరల్ మండలం ఉపాధ్యక్షులు సింగంసెట్టి శ్రీనివాసరావు, తాటి నరేంద్ర పవన్ ఆర్మీ పురంసెట్టి నాగేంద్ర కాపు సంక్షేమ సేన అధ్యక్షుడు కరి రమేష్, సూర సత్యనారాయణ, ఆకుల వెంకట్, తాటి ఫణీంద్ర, రామిరెడ్డి నరసింహరావు, రుద్రవరపు ఏడుకొండలు, కొట్టే బద్రి, తోట వేణు, గోవర్ధన తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ జనసేన ఆధ్వర్యంలో రంగాకు నివాళులు



**నందిగామ, డిసెంబర్ 26, మేజర్ న్యూస్:** అనాసాగరంలో టిడిపి జనసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రంగా వర్ధంతి కార్యక్రమాన్ని వంగవీటి మోహన రంగా విగ్రహానికి జనసేన పార్టీ సమన్వయకర్త తంబాలపల్లి రమాదేవి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద, బడుగు, బలహీనవర్గాలకు ఏ ఆపద వచ్చినా నేనున్నానని ముందుకు వచ్చే మానవతావాది వి.యం. రంగా అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శాఖమూరి స్వర్ణలత, కత్తురోజులశ్రీనివాస చారి, వడ్డెల్లి సాంబశివ రావు, చలమాల కృష్ణ, దుగ్గిదేవి గోపికృష్ణ, ఇంటి మాలఆనంద్, జనసేన పార్టీ వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రకందని మహా పురుషునికి ఘన నివాళ్ళు






**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** చరిత్రకందని మహా పురుషుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పాలిట పెన్నిది, బెజవాడ బెబ్బిలి సర్గీయ వంగవీటి మోహన రంగా కు ఘన నివాళ్ళు అర్పించారు. దివంగత విజయవాడ తూర్పు శాసనసభ్యులు వంగవీటి మోహన రంగా 35 వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళళవారందివిసీమ వ్యాప్తంగా రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు తన కార్యాలయంలో వంగవీటి మోహన రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి బడుగు, బలహీన వర్గాల వారికి వంగవీటి మోహన రంగా చేసిన సేవలను కొనియాడారు. తెలుగుదేశం, జనసేన పార్టీల మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, గుడివాక శేషుబాబు జనసేన, తెలుగుదేశం పార్టీల ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, మండలి వెంకట్రామ్, కృష్ణాజిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావుల ఆధ్వర్యంలో మండల పరిధిలోని మోదుమూడి, రామకోటిపురం గ్రామాల్లో ఉన్న రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించిన అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో ఎదురుగా ఉన్న 6 వ వార్డులో రంగా విగ్రహానికి గజమాల వేసి ఘన నివాళ్ళు అర్పించి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా ఘన నివాళ్ళు అర్పించారు.

మోదుమూ డిలో జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు బచ్చు వెంకట నారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు బచ్చు రఘునాథ్‌లు వంగవీటి మోహన రంగా, మాజీ పార్లమెంట్ సభ్యులు సింగం బసవ పున్నయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి వారు చేసిన సేవలను కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజ కవర్గ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు దిడ్ల వీరరాఘవులు, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటేశ్వరరావు, ముస్లిం మైనారిటీ నాయకులు రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

రంగా వర్ధంతి సందర్భంగా రాష్ట్ర సర్పంచ్‌ల సంక్షేమ సంఘ అధ్యక్షులు, బిసి నాయకులు, జనసేన నేత చిలకలపూడి పాపారావు, కృష్ణాజిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి ఉస్మాన్ షరీఫ్, కొత్తపేట, రామకోటి పురంలోని రంగా విగ్రహాలకు రాధారంగా మిత్ర మండలి దివి యూనిట్ అధ్యక్షులు రాజనాల మాణిఖ్యాల రావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి మాట్లాడుతూ రంగా మరణించి 35 సంవత్సరాలు అయినప్పటికి గుర్తు పెట్టుకోవడానికి రంగా పేదల పక్షాన పోరాడటమే కాక, పేదలకు పట్టాలు ఇవ్వాలని ఆమరణ నిరాహార దీక్ష చేస్తుండగా రౌడీ మూకల చేతులో వంగవీటి మోహన రంగా బలి అయ్యారని, పేద ప్రజల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

## నిరసన దీక్షకు మాల మహనాడు సంఘీభావం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అంగన్‌వాడీ కార్యకర్తలు, వర్కర్లు మీ అక్కచెల్లెమ్మలు కాదా, వారి కష్టాలు మీకు పట్టవా అని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృష్ణాజిల్లా మాల మహనాడు అధ్యక్షులు దోవా గోవర్ధన్ సూటిగా ప్రశ్నించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, వర్కర్లు, తమ న్యాయమైన కొర్కెలను పరిష్కరించాలని కోరుతూ ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నిరసన దీక్షలు కొనసాగిస్తుండగా 15 వ రోజు అయిన మంగళవారం దోవా గోవర్ధన్ అంగన్‌వాడీ నిరసనలకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు రక్షకులుగా పౌషికాహారాన్ని అందించే అమ్మ తరువాత అమ్మలుగా సేవలందిస్తున్న అంగన్‌వాడీల గౌరవ వేతనాన్ని వెంటనే పెంచాలని వారి న్యాయమైన కొర్కెలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. మీ గొప్పల కోసం ఎన్నో ప్రకటించినప్పుడు అందుకు తగిన నిధులు ఇవ్వలేకపోతే చేతకాని ముఖ్యమంత్రి అనాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా అనేక సేవలను పొందుతూ వారి బధ్రతను విస్మరించడం సరైనది కాదన్నారు. ఇంటి పన్ను, చెత్త పన్ను, కరెంటు పన్ను, మధ్యంపై అధిక పన్ను వేసి ఎవరికి మేలు చేస్తున్నారన్నారు. అధిక పన్నులు పెంచి ఉచిత పధకాలు అమలు చేయడం గొప్ప కాదని, చిన్నారుల ఆహారాన్ని తగిన నిధులు ఇవ్వలేని ప్రభుత్వాన్ని గద్దె దించాలని దోవా పిలుపు నిచ్చారు. అంగన్‌వాడీల న్యాయపోరాటానికి తమ సంఘం మద్దతు పూర్తిగా ఉందని, ఆడ బిడ్డల ఉసురు పోసుకుని నిలబడిన ప్రభుత్వాలు చరిత్రలో లేవన్నారు. గత 14 రోజులుగా అంగన్‌వాడీలు తమ హక్కుల కోసం పోరాడుతుంటే సచివాలయ ఉద్యోగులతో దొడ్డి దారిన చట్ట వ్యతిరేక నీతిమాలిన పనులు చేయించడం ప్రభుత్వం దిగజారుడు తనాన్నికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి సిఐటియు మండల నాయకులు బి ఆదిశేషు, దోనే సహదేవుడు, అవనిగడ్డ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దిడ్ల వీరరాఘవులతో పాటు పలు మహిళా సంఘాలు మద్దతు పలికాయి.

## రంగా విగ్రహానికి నివాళులర్పించిన పేర్నికిట్టు



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** వంగవీటి మోహన్ రంగా 35వ వర్ధంతిని పురస్కరించుకొని యువ నాయకులు పేర్ని కృష్ణమూర్తి (పేర్ని కిట్టు) మంగళవారం మచిలీపట్నంలో ఉన్న రంగా విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రంగా అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు, దివ్యాంగులకు నిత్యావసర సరుకుల పంపిణీ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం మైత్రి ఫౌండే షన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక ఈడే పల్లి బెల్ ఎంప్లాయిస్ యూ నియన్ ఆఫీసులో గుర్తించిన 30 మంది పేదలకు, దివ్యాం గులకు దాతల సహకారంతో 45 వేల రూపాయలు విలువచేసే (ఒక్కొక్క కిట్ రూ.1500) నిత్యావసర సరుకులు వితరణ చేసారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు కేసాని వేణు కుమార్ మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 260 పైగా సేవా కార్యక్రమాలను పేద విద్యార్థులు, పేదలే లక్ష్యంగా మచిలీపట్నం, పరిసర ప్రాంతాలలో నివసించే పేద ప్రజలకు సేవలు అందించామన్నారు. ఈ కార్యక్రమానికి సహకారం అందించిన దాతలుకు మైత్రి ఫౌండేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కార్మికుల సమ్మె




**నందిగామ, డిసెంబర్ 26, మేజర్ న్యూస్:**రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ పారిశుధ్యం ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులు సమ్మెబాట పడటం జరిగింది దీనిలో భాగంగా నందిగామ మున్సిపల్ పారిశుద్ధ ఇంజనీరింగ్ కార్మికులు నందిగామ మున్సిపల్ ఆఫీసు నుండి కార్మికుల పని చేసే పనిముట్లతో ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన బయలుదేరి నందిగామ పురవీధుల్లో తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని అన్ని విభాగంలో పనిచేసే కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కటారపు గోపాల్, ప్రజాసంఘం నాయకులు సయ్యద్ ఖాసిం, సిఐటియు చందర్లపాడు మండల కార్యదర్శి వేల్పుల ఏసోబు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నందిగామ కార్యదర్శి దాసవరపు సైదా మాణిక్యం పిచ్చయ్య శ్రీను నాగరాజు రుతమ్మ ప్రసాదు రాములు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజల ఉజ్వల భవిష్యత్తుకై ఆడుదాం ఆంధ్ర



**జగ్గయ్యపేట డిసెంబర్ 26 మేజర్ న్యూస్:** జగ్గయ్యపేట మండలంలోని గౌరవరం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామ సచివాలయ పరిధిలో నిర్వహించిన కబడ్డీ పోటీలను నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలోనే ఎక్కడా లేనివిధంగా గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్రీడలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రతిభను గుర్తించి మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి జాతీయ అంతర్జాతీయ వేదికలపై పోటీపడేలా తీర్చిదిద్దడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఎంతో క్రీడా నైపుణ్యం ఉన్నప్పటికీ గుర్తింపు నోచుకోని అనేకమంది క్రీడాకారులకు ఇది చక్కని వేదిక అన్నారు. కావున నియోజకవర్గ క్రీడాకారులందరూ తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి వరకు వెళ్లి అక్కడ విజయం సాధించి గ్రామానికి జగ్గయ్యపేట కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు పాల్గొన్నారు.

## మట్టిలో మానిక్యాలకి ఓ సువర్ణ అవకాశం



జగ్గయ్యపేట డిసెంబర్ 26 మేజర్ న్యూస్: క్రీడాకారులను ప్రోత్సహించేందుకే దేశంలో,ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టారని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. పట్టణం లోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జరగబోయే ఆటల పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలోనే ఎక్కడా లేనివిధంగా గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్రీడలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రతిభను గుర్తించి మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి జాతీయ అంతర్జాతీయ వేదికలపై పోటీపడేలా తీర్చిదిద్దడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఎంతో క్రీడా నైపుణ్యం ఉన్నప్పటికీ గుర్తింపు నోచుకోని అనేకమంది క్రీడాకారులకు ఇది చక్కని వేదిక అన్నారు.ఈ వేదిక ద్వారా ప్రతిభ కలిగిన క్రీడాకారులు దేశానికి ప్రాతినిధ్యం వహించే వరకు వెళ్ళాలని,తద్వారా మన రాష్ట్రానికి,ముఖ్యంగా జగ్గయ్యపేట పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర రావు,కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రావు,వైఎస్సార్సీపీ నాయకులు కాశీ కిషోర్,మున్సిపల్ కమిషనర్ నాగ మల్లేశ్వర రావు,సబ్ ఇన్స్పెక్టర్ ఆనంద్ కుమార్,సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీపీఎస్సీ డిపార్ట్‌మెంటల్, పాలిటెక్నిక్ అధ్యాపక పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

## ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టరేట్ ఏవో ఇంతియాజ్ బాషా



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ :** ఏపీపీఎస్సీ ఈ నెల 27వ తేదీ నుంచి జనవరి 3వ తేదీ వరకు (డిసెంబర్ 31, జనవరి 1 మినహా) నిర్వహించనున్న నవంబర్, 2023 సెషన్ డిపార్ట్‌మెంటల్ పరీక్షలకు, జనవరి 4న జరగనున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపకుల పరీక్షకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారి ఇంతియాజ్ బాషా తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో పరీక్షల నిర్వహణపై కలెక్టరేట్ పరిపాలన అధికారి ఇంతియాజ్ బాషా.. ఏపీపీఎస్సీ, రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యం, విద్యుత్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ డిపార్ట్‌మెంటల్ పరీక్షలకు 3,034 మంది, పాలిటెక్నిక్ అధ్యాపక పరీక్షలకు నలుగురు హాజరుకానున్నట్లు వెల్లడించారు. విజయవాడ కొత్తపేట రాఘవరెడ్డి వీధిలో పొట్టి శ్రీరాములు చలవడి మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, కండ్రికలోని అయాన్ డిజిటల్ జోన్‌లో షిఫ్ట్ ల వారీగా పరీక్షలు జరగనున్నట్లు వివరించారు. పరీక్షల కోఆర్డినేటింగ్ అధికారిగా డీఆర్‌వో వ్యవహరిస్తారని.. పర్యవేక్షణ అధికారులను కూడా నియమించినట్లు తెలిపారు. పోలీస్ బందోబస్తు, వైద్య శిబిరం, నిరంతర విద్యుత్ సరఫరా తదితరాలకు సంబంధించి ఏర్పాట్లు చేయాలంటూ ఆయా శాఖల అధికారులకు ఏవో సూచించారు. సమావేశంలో ఏపీపీఎస్‌సీ ఏఎస్‌వో ప్రమీల, ఎస్‌వో కె.భాస్కరరావు, లైజన్ ఆఫీసర్లు పి.శ్రీనివాసరావు, రాజరాజేశ్వరి, చీఫ్ సూపరింటెండెంట్ పి.లోకేష్, ఏసీపీ సీఎస్‌బీ బి.పార్థసారధి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. జి.మాధవి నాయుడు, జేఈ కేకే నాగేంద్ర తదితరులు హాజరయ్యారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ అజేయం




**గన్నవరం, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ :** పేద బడుగు బలహీన వర్గాల శ్రామిక కార్మిక కర్షక మహిళ కూలి విద్యార్థి యువజన ల హక్కుల కోసం శ్రమిస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని గన్నవరం నియోజక వర్గ సిపిఐ పార్టీ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు అన్నారు.మంగళవారం భారత కమ్యూనిస్ట్ పార్టీ 99వ అవిర్భవ దినోత్సం సందర్భంగా సిపిఐ గన్నవరం నియోజక వర్గ పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు ముక్కమాల ఉమామహేశ్వరవు ఎర్ర జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ అజేయం అన్నారు. భారత సార్వభౌమ సామ్యవాద, లౌకిక, ప్రజాసామ్య గణతంత్ర భారతావని పరిరక్షణకు భారత కమ్యూనిస్టు పార్టీ పని చేస్తుందని అన్నారు. సైద్ధాంతక స్ఫూర్తితో నడచిన పార్టీ అన్నారు. ముక్కమాల ఉమామహేశ్వరవు మాట్లాడుతూ 1925డిసెంబర్25, 26న కాన్పూర్ లో మహా సభ జరిగిందని, అసభకు 300మంది ప్రతినిధులు పాల్గొని చర్చించి భారత కమ్యూనిస్టుపార్టీగా అవతరించిందన్నారు. 1964కు ముందు ప్రతి పక్షములో రాజ్యసభ లోకసభలో మన ప్రతినిధులు ఉన్నారని.నేడు అతితక్కువ మంది ఉన్నామని అన్నారు. కమ్యూనిస్టి పార్టీలో విద్యార్థి యూజన కార్మిక కర్షక ప్రజాసంఘాలు పార్టీ బలోపేతంకు కృషి చేయాలని సూచించారు. నాడు తెలంగాణ సాయుధ పోరాటం లో మన ప్రాంతంనుండి 21 మంది అమరుల అయ్యారన్నారు. పట్టణ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వినాశకర విధానాలు అనుసరిస్తున్న మోడీ జగన్ లను గద్దె దించాల్సిన అవసరం ఉందన్నారు. మన పార్టీ దేశంలో వామపక్షశక్తుల ఐక్యతకు కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో శనగల సుబ్బారెడ్డి, కట్టవరపు విజయరావు, గొంది శోభన చలపతిరావు పాల్గొన్నారు. తొలుత మార్క్స్, ఎంగిల్స్, లెనిన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## క్రిస్మస్ సందర్బంగా దుప్పట్లు పంపిణి

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** సిఎస్ఐ చర్చిలో క్రిస్మస్ సందర్భంగా ఆరాధనలో మైలవరం నియోజకవర్గం సీనియర్ నాయకులు జి.కొండూరు మండల జడ్పిటిసి మందా జక్రి పాల్గొన్నారు. ఆరాధన అనంతరం క్రిస్మస్ కేకులు కట్ చేసి ప్రతి ఒక్కరికి ప్రతి కుటుంబం నుంచి గ్రామానికి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జి. కొండూరు జడ్పిటిసి మందాజక్రధరరావు (జక్రి) సహకారంతో జి.కొండూరు గ్రామం సి ఎస్ ఐ సంఘంలో వున్నా వృద్ధులకు, వితంతువులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మందా జక్రి మాట్లాడుతూప్రతి ఒక్కరూ,ప్రతి కుటుంబం అందరూ కూడా క్రిస్మస్ యొక్క ఆనందాన్ని అందరూ అనుభవించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో జి కొండూరు మండల ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ, గ్రామ సర్పంచి మండల అరుణ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేములకొండ విష్ణు, చర్చి ఫాదర్ గుంటి ప్రభుదాసు, ప్యారీష్ కౌన్సిల్ మెంబర్స్ మునిపల్లి కోటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బేతపూడి నిర్మల, సంఘ పెద్దలు బట్టపర్తి శేఖర్ బాబు, మండల రవి,, బట్టపర్తి రాజు, మందా కాంతయ్య, మండల శేఖర్,గ్రామ పెద్దలు మందా నాగభూషణం, పల్ల వెంకటరత్నం, సిఎస్ఐ యూత్, స్త్రీల మైత్రి సంఘం అందరు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.

# అడ్వాన్సుడు సాఫ్ట్ వేర్ టూల్స్ ఫర్ ఇ- పబ్లిషింగ్" కోర్సు పై ఒకరోజు శిక్షణ

**విజయవాడ, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ :** "అడ్వాన్సుడు సాఫ్ట్ వేర్ టూల్స్ ఫర్ ఇ– పబ్లిషింగ్" కోర్సు పై ప్రత్యక్ష విధానంలో ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు సి.ఆర్. మీడియ అకాడమీ ఛైర్మన్,శ్రీ కొమ్మినేని శ్రీనివాసరావు ఒక ప్రకటనలో వెల్లడించారు. గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లోని ప్రొ. బాలమోహనదాస్ సెమినార్ హాల్ లో ఈ శుక్రవారం (29. 12. 2023) ఉదయం 11. గంటల నుంచి ఈ శిక్షణను ఇవ్వనున్నట్లు చైర్మన్ పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ,ఇంజనీరింగ్ కాలేజీ డీన్ డా. ఈ.శ్రీనివాసరెడ్డి, పై అంశాల పై ప్రత్యేక శిక్షణ ఇస్తారని ఆయన తెలిపారు. ప్రచురణ(ప్రింట్ మీడియా ), ప్రసార (ఎలెక్ట్రానిక్/ డిజిటల్ మీడియా) రంగాల్లో ఆధునిక సాంకేతికత విధానాల పై వర్కింగ్ జర్నలిస్టులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యతను మీడియా అకాడమీ గుర్తించిందని కొమ్మినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఇందులో భాగంగా మీడియా అకాడమీ సెప్టెంబర్ 23 వ తేదీ శనివారం ఆన్ లైన్ విధానం లో "మాధ్యమాల అవసరాలు – కృతిమ మేధ (%ూ×%)" అంశం పై ఆచార్య నాగార్జున యూనివర్సిటీ,ఇంజనీరింగ్ కాలేజీ డీన్ డా. ఈ.శ్రీనివాసరెడ్డి ద్వారా ప్రత్యేక ప్రసంగం ఇప్పించామని ఆయన గుర్తు చేశారు. దాని కి వర్కింగ్ జర్నలిస్టుల నుంచి మంచి స్పందన వచ్చిందని ఆయన తెలిపారు. దీనిపై ప్రత్యక శిక్షణా తరగతులు నిర్వహించాలని చాలా మంది వర్కింగ్ జర్నలిస్టులు, చిన్న పత్రికలు యాజమాన్యాలు కోరారన్నారు. ఏమిటీ " అడ్వాన్సుడు సాఫ్ట్ వేర్ టూల్స్"? "చాట్ జి. పిటి" సాఫ్ట్ వేర్ ను ఉపయోగించి ఏ అంశం పైనైనా సమగ్ర సమాచారాన్ని వెంటనే పొందడం వీలవుతుంది. "లెక్సికా ఆర్ట్ సాఫ్ట్ వేర్" ద్వారా మనం రాసే అంశానికి సంబంధించిన ఫోటోలు సులభంగా సేకరించే వీలుంది. "సెంటేషియా" అనే సాఫ్ట్ వేర్ ను వినియోగించి ఒక వ్యక్తి పరోక్షంలో అదే వ్యక్తి ఇచ్చినట్లు ప్రసంగాన్నిదృశ్య శ్రవణ పద్దతిలో ప్రసారం చేయగలిగే వీలుంటుంది. (ఒరిస్సా రాష్ట్రం లో "బిగ్ టి.వి."ఈ పద్దతి లో న్యూస్ ప్రెజెంటర్ లేకుండా వార్తలు చదివించి చరిత్ర సృష్టించింది) "పారట్" అనే సాఫ్ట్ వేర్ వినియోగించి ఒక వ్యక్తి ప్రసంగాన్ని రికార్డుచేసిన దానికంటే స్పష్టత తో వినిపించడం వీలౌతుంది. "హ్యూమ్ " అనే సాఫ్ట్ వేర్ ను వినియోగించి ఫేక్ న్యూస్, ఫేక్ ఫోటోలను గుర్తు పట్టే వీలుంటుంది. "అడ్వాన్సుడు సాఫ్ట్ వేర్ టూల్స్" వినియోగం వల్ల ప్రయోజనం. 50 కు పైగా ఇటువంటి సాఫ్ట్ వేర్ లు మనకు ప్రచురణ, ప్రసార రంగాల్లో అందుబాటులో వున్నాయ్. ఇటువంటి ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సు(కృత్రిమ మేధ) సాఫ్ట్ వేర్ టూల్స్ ద్వా రా చిన్న పత్రికలు, హౌస్ జర్నల్స్, డిజిటల్ మీడియా సైట్లను ఖచ్చితత్వం తో సులువుగ నిర్వహించుకునే వీలుంది. ఇవన్నీ చిన్న పత్రికల నిర్వాహకులకు, డిజిటల్ మీడియా నిర్వాహకులకు నిర్వహణా వ్యయాన్ని, సమయాన్ని ఆదా చేస్తాయి. 28.12.2023 సాయంత్రం లోపున ముందుగా పేర్లను నమోదు చేసుకోవాలి. ప్రత్యక్ష శిక్షణ లో పాల్గొనాలనుకునే వర్కింగ్ జర్నలిస్టులు, చిన్న పత్రికల, డిజిటల్ యాజమాన్యాల ప్రతినిధులు తగు ఏర్పాట్లు చేయడానికి తమ పేర్లను, తాము పనిచేస్తోన్న సంస్థ పేరును 28.12.23 తేదీ లోపున వాట్స్ అప్ ద్వారా 9154104393 నెంబర్ కు నమోదు చేసుకోవాల్సిందిగా చైర్మన్ విజ్ఞప్తి చేశారు.




## సీఎం జగన్ ఎన్నికల ముందు పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ పురపాలక సంఘ కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులు నిరవధిక సమ్మె బాట పట్టారు. మున్సిపల్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో బైఠాయించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నినాదాలిచ్చారు. కార్మికుల సమ్మెకు పట్టణంలోని ట్రేడ్ యూనియన్ల నాయకులు మద్దతు తెలియజేశారు. పాదయాత్రలో సీఎం జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ధనాల సత్యనారాయణ డిమాండ్ చేశారు. సమ్మెలో సిఐటియు నాయకులు ఆర్సిపి రెడ్డి, పురపాలక సంఘ పరిధిలోని కాంట్రాక్టు కార్మికులందరూ ఈ రిలే దీక్షలో పాల్గొన్నారు.

## పేదలకు అండ ఎర్ర జెండా



### ఘనంగా సీపీఐ పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవం

**గుడివాడ, మేజర్ న్యూస్:** ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ, పేదలకు అండగా నిలిచేది కమ్యూనిస్టు పార్టీ ఎర్ర జెండాయేనని సీపీఐ కార్యదర్శి గూడపాటి ప్రకాష్ బాబు పేర్కొన్నారు. గుడివాడ ఏలూరు రోడ్డులోని పార్టీ కార్యాలయంలో భారతీయ కమ్యూనిస్టు పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. సీపీఐ పార్టీ 99 సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం చేస్తూ పేదలకు న్యాయం జరిగేవరకూ వారికి అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సహాయ కార్యదర్శి సత్యన్నారాయణ, గుడిపూడి బాబూరావు, సభ్యులు రామకృష్ణ, సుధాకర్, రమేష్, గాంధీ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ ఆవిర్భావ దినోత్సవం



**నందిగామ, డిసెంబర్ 26, మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భావ దినోత్సవం స్థానిక రైతు పేటలో గల సిఆర్ భవన్ లో ఘనంగా నిర్వహించారు.ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిపిఐ నాయకులు మన్నెం నారాయణరావు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న మన్నెం నారాయణరావు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చుండూరు సుబ్బారావు లు మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం. కర్షక. శ్రామిక వర్గ దోపిడీ విముక్తి కోసం 1925 డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భావించిందని అన్నారు. దున్నేవానికి భూమి నినాదంతో.దేశవ్యాప్తంగా భూ పోరాటాలు నిర్వహించి. తెలంగాణ సాయుధ పోరాటం చేసిలక్షల ఎకరాలను పేద ప్రజలకు పంచిన ఘన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ ది అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కట్టా చామంతి నందిగామ మండల కార్యదర్శిమన్నే హనుమంతరావు పట్టణ కార్యదర్శి వేముల వీరయ్య ఏఐవైఎఫ్ నాయకులు షేక్ మౌలాలి, జిల్లేపల్లి తుఫాన్ బాబు సాంబయ్య అంజి తదితరులు పాల్గొన్నారు

## ఏపీ జెన్కో ఎండీను కలిసిన యూనియన్ నాయకులు



**జి కొండూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వై ఎస్ ఆర్ టి యు సి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏపీ జెన్కో ఎండి కెవిఎన్ చక్రధర్ బాబు ఐఏఎస్( జెన్కో ఎండి) ని మర్యాదపూర్వకంగా యూనియన్ నాయకులు ప్రెసిడెంట్ ఎస్ కే జానీ షరీఫ్ సెక్రటరీ ఎల్ చిన్న బుజ్జి ట్రెజరీ కే దుర్గా మల్లికార్జునరావు లు జెన్కో ఎండి ని విజయవాడ తన కార్యాలయంలో ఎండి చక్రధర్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిసి వర్కర్స్ యూనియన్ సమస్యలను వారికి విన్నవించగా వారు సానుకూలంగా స్పందించారని వారు ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం వారికి ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు వారు తెలియజేశారు

# భారత కమ్యునిస్ట్ పార్టీ 99వ వ్యవస్థాపక దినోత్సవము



పొన్నూరు మేజర్ న్యూస్ : సమసమాజ స్థాపన కోసం 1925 డిసెంబర్ 26వ తేదీన ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కి వ్యతిరేకంగా తొలి విప్లవ దివిటీని ప్రజ్వలింప చేసిందని కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు గోగినేని పరశురామయ్య పేర్కొన్నారు .పొన్నూరులో ఓవర్ బ్రిడ్జి ఐలాండ్ సెంటర్ లో మంగళవారం సిపిఐ పతాకావిష్కరణ జరిగింది . ఈ సందర్భంగా పరుశురామయ్య మాట్లాడుతూ పెట్టుబడిదారీ బూర్జ్వ వ్యవస్థలకు వ్యతిరేకంగా నిలదీస్తూ ప్రజా వ్యతిరేక ప్రభుత్వాల విధానాలను ఎండగడుతూ కార్మిక కర్షక యువజన మహిళ విద్యార్థి ఉద్యోగ కళాకారుల బలహీన బడుగు వర్గాల హక్కుల కోసం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ నాయకులు గుంటూరు ఏడుకొ ండలు అధ్యక్షత న స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద సిపిఐ పతాకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు ఆవిష్కరించారు .ఆరేటి రామారావు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగు వేల మంది యువ కమ్యూనిస్టు కార్యకర్తలను కోల్పోయిన పార్టీ సిపిఐ అని అన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ దేశంలో లక్షలాది మందికి నివాస స్థలాలు సాగు భూములు పంచిపెట్టిందన్నారు .నిరంతరం ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుందన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరములోకి అడుగుతుందన్నారు. అనేక పార్టీలు పుట్టి కాలగర్భంలో కలిసిపోయాయని కానీ పేదల పార్టీ నిరంతరం ప్రజల కోసం పనిచేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సభ్యులు ఆరేటి సురేష్ గేయ రచయిత దేవరకొండ శ్రీనివాస్ రిక్షా కార్మిక నాయకులు సాంబయ్య బాబురావు ఆటో యూనియన్ నాయకులు సుబ్బయ్య నాంచారయ్య రవి ప్రసాద్ సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యతో ఉన్నత భవితకి...శివరామిరెడ్డి

తాడికొండ మేజర్ న్యూస్: ఫిరంగిపురం ఎంపీడీవో కార్యాలయంలో గుంటూరు జిల్లా నీటి యాజమాన్య సంస్థ, ప్రోజెక్ట్ డైరెక్టర్ మందాళ వెంకట శివరామిరెడ్డికి మంగళవారం సెయింట్ పాల్స్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల (1982-87) బ్యాచ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ , తలిదండ్రులు నేర్పిన క్రమశిక్షణ, సెయింట్ పాల్స్ హైస్కూల్ లో ఉత్తమ ఉపాధ్యాయులు అందించిన విద్యాబుద్ధులు వలన నేను ఇ స్థాయిలో ఉన్నానని అన్నారు. అవసరమైన వారికి సహాయం చేయడంలో ఉన్న సంతోషం ఎక్కడ దొరకదు అన్నారు. ఈ సన్మానానికి ముఖ్య అతిథిగా, విద్యుత్తుశాక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్



నూతలపాటి సింగయ్య హాజరయ్యారు. ఈయన కూడ సెయింట్ పాల్స్ హైస్కూల్ పూర్వ విద్యార్థి. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ కార్మికశాఖ లో అనేక మంది కార్మికులకు , కార్మిక చట్టాల ద్వారా వారికి అందవలసిన సహాయం సత్వరం అందించే వారని, గతంలో లేబర్ ఆఫీసర్ గా ఉన్న సమయంలో ఇటువంటివి అనేకం చేశారని, తన అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ సభకు జమ్ముల శ్రీనివాస్ అద్యక్షులు గా వ్యవహరించారు. దాసరి జయరాజు , పాశం వెంకటేశ్వర్లు, భాస్కర్ రెడ్డి, రత్నారాజు, ఆయన మిత్రులు రామిరెడ్డి, కంజుల శ్రీధర్ రెడ్డి, చదవాది పోలయ్య , ఆర్టీసీ కండక్టర్ రేపూడి వెంకట రమణ మొదలైన మిత్రులు పాల్గొన్నారు.

# అమరావతి రాజధాని దీక్ష శిబిరం వద్ద ఘనంగా వంగవీటి మోహన రంగా వర్ధంతి



తాడికొండ మేజర్ న్యూస్: వంగవీటి మోహన రంగా గారి 35వ వర్ధంతి సందర్భంగా తాడికొండ అమ రావతి రాజధాని దీక్ష శిబిరం వద్ద ఘనంగా నివాళులర్పించిన అమరావతి రాజధాని రైతులు రైతు కూలీలు మహిళలు ఈ సందర్భంగా రంగా గారి తనయుడు వంగవీటి రాధా గారు అమరావతి ఉద్యమానికి మద్దతుగా నిలిచి మాకు నైతికంగా ఎంతో బలం చేకూర్చారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రెటరీ బండ్ల కోటేశ్వరరావు , ధనికుల హరిబాబు ,నూతక్కి శంకరి ,మొగిలి గోపి ,కాసిం శెట్టి పున్నారావు ,బొప్పూరి పేత్రి, షేక్ రఫీ ,నూతక్కి శాంతయ్య ,రెడ్డి వెంకట్రావు ,కందుల రామారావు, ఎర్ర నరసింహారావు ,కంతేటి అంజయ్య ,పెద్ది తిరుపతిరావు ,చిన్న ,మొవ్వ రవి ,ఇరుకులపాటి ముత్యాలు ,గోగినేని నరసింహారావు ,నాగేశ్వరరావు ,పెద్ది కోటేశ్వరరావు ,మహిళలు రైతు కూలీలు రైతులు పాల్గొన్నారు

## ఘనంగా వంగవీటి మోహన రంగా వర్ధంతి



పొన్నూరు మేజర్ న్యూస్ : బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా వర్ధంతి వేడుకలు పొన్నూరు పట్టణంలో మంగళవారం ఘనంగా జరిగాయి. పొన్నూరు పట్టణం రామ మందిరం వద్దగల వంగవీటి రంగా విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన వర్ధంతి కార్యక్రమంలో పొన్నూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని వంగవీటి మోహనరంగా కు ఘనమైన నివాళులు అర్పించారు . వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగానివాళులర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్జీరంగా తన చివరి శ్వాస వరకు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. తనకు ప్రాణం ఉప్పు ఉందని తెలిసినా పేదల పక్షాన నిలిచి నిరాహార దీక్ష కార్యక్రమంలో పాల్గొని తన ప్రాణాలను కోల్పోయారన్నారు . యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకుసాగాలన్నారు .కార్యక్రమంలో వంగవీటి మోహన రంగా అభిమానులు వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకు పుష్పగుచ్చం అందించిన మేయర్



గుంటూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి మంగళవారం గుంటూరు వచ్చిన సందర్భంగా గుంటూరు నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ హెలీప్యాడ్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, ఆహ్వానించారు. అనంతరం నల్లపాడు రోడ్డులోని లయోలా పబ్లిక్ స్కూల్ నందు ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రాష్ట్ర మంత్రులు,శాసనసభ్యులు, శాసన మండల సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

# దేశ చరిత్రలో ఆడుదాం ఆంధ్ర ఒక మైలురాయి



తుళ్లూరు మేజర్ న్యూస్ : ఐదు దశలలో ఈ క్రీడా సంబరాలు దేశ చరిత్రలోనే ఒకమైలు రాయిగా నిలబడిపోతుందని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర వెంకట శివారెడ్డి పేర్కొన్నారు మంగళవారం తుళ్లూరు మండలం కేంద్రంలో జరిగే ఈ కార్యక్రమం మరో 47 రోజులపాటు ఫిబ్రవరి 10వ తేదీ దాకా ఊరూరా పండుగ వాతావరణంలో జరుగుతుంది. అని అన్నారు అందరూ పాల్గొనే ఒక గొప్ప పండుగగా చరిత్రలో నిలబడిపోతుంది" అని ఎంపీడీవో శివన్నారాయణ తెలిపారుఆడుదాం.. ఆంధ్రా కార్యక్రమం వెనుక మన ప్రభుత్వానికి రెండు ప్రధాన ఉద్దేశాలు ఉన్నాయని గ్రామస్థాయిలోని ఆణిముత్యాలను వెలికితీసి వారిని ప్రపంచానికి పరిచయం చేయడం ఒకటైతే.. వ్యాయామం, క్రీడల వల్ల అనారోగ్య సమస్యలు దూరమైపోతాయనేది రెండో ఉద్దేశమని తెలియజేశారు ఈ రెండు ప్రధానమైన ఉద్దేశాలను క్రోడీకరించి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వివరించారు"ఆడుదాం ఆంధ్రా మనందరి ఆట.. ఇది అందరూ పాల్గొనే గొప్ప పండుగగా చరిత్రలో నిలిచిపోతుంది. ప్రతి ఊరులోనూ జరిగే ఈ కార్యక్రమం ద్వారా వ్యాయామం, క్రీడల వల్ల ప్రతి మనిషికి ఆరోగ్యపరంగా ఎంతమేలు జరుగుతుంది, ఎంత అవసరం అనే విషయాలను తెలియజేసేందుకు ఈ టోర్నీ ప్రతి గ్రామంలోనూ అవగాహన కార్యక్రమంలా ఉపయోగపడుతుంది. ఆరోగ్యం సరిగ్గా ఉండాలంటే మన జీవితాల్లో క్రీడలు ఎంత అవసరమో తెలియజేసేందుకు ఒక ప్రోగ్రాంలా ఇది ఉపయోగపడుతుంది" అని వైసిపి సీనియర్ నేత ఆలోకం సురేష్ పేర్కొన్నారు ఈ మధ్యకాలంలో క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల బీపీ కంట్రోల్‌లోఉంచుకోగలుగుతామని, టైప్-2 దయాబెటీస్ నిరోధించడంలో క్రీడలు క్రియాశీలకంగా పనిచేస్తాయని, వ్యాయామం ఎంతముఖ్యమో తెలియజేస్తున్నామని వివరించారు. విలేజ్ క్లినిక్స్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా గ్రామస్థాయిలో ప్రివెంటీవ్‌కేర్ మీద దేశం మొత్తం గర్వపడేలా మన రాష్ట్రంలో అడుగులు పడుతున్నాయని అధికారులు వివరించారు ఇందులో భాగంగా వ్యాయామం ఎంత అవసరమో అనేది కూడా గ్రామస్థాయిలోకి ఒక సందేశం తీసుకెళ్లే గొప్ప కార్యక్రమం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ టి వెంకటేశ్వరరావు సంబంధిత అధికారులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి రంగా 35వ వర్ధంతి వేడుకలు



మంగళగిరి, మేజర్ న్యూస్: కాపు నేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా 35వ వర్ధంతి సందర్భంగా మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ఉన్న రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంగళవారం నియోజకవర్గ కాపుదలం కన్వీనర్ రంగిశెట్టి నరేంద్ర(బాబి) ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగిశెట్టి నరేంద్ర మాట్లాడుతూ రంగా పేద ప్రజల ఆశాజ్యోతి అని, ఆయన జీవితం అంతా పేదల కోసం అంకితం చేశారన్నారు. పేదల అభ్యున్నతి కోసం ప్రజా పోరాటాలు చేసిన వంగవీటి మోహన రంగాను ఆదర్శంగా తీసుకుని నేటి యువత పనిచేయాలని అన్నారు. వంగవీటి మోహన రంగా అనే వ్యక్తి ఒక కులానికో, ఒక ప్రాంతానికో చెందిన వ్యక్తి కాదని ఆయన ఒక శక్తి అని అన్నారు. పేదలకు అండగా నిలిచేతత్వమే ఆయనకు ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించిపెట్టిందన్నారు. కార్యక్రమంలో తోట సాంబశివరావు, సుంకర రఘుపతిరావు, విన్నకోట శ్రీనివాసరావు, గోవాడ దుర్గారావు, ఇండ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి చిరునామా వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన ఎంపీ అయోధ్యరామిరెడ్డి



పెదకాకాని మేజర్ న్యూస్ : శతాబ్దాల తరబడి పరిష్కారానికి నోచుకోక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గ్రామాలను సైతం మౌలిక వసతులు కల్పించి సిసి రోడ్లు డ్రైనేజీలు కమ్యూనిటీ హాల్స్ వంటి సౌకర్యాలతో గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని రాజ్యసభ సభ్యులు పెద్దకాకాని వాస్తవ్యులు అయోధ్య రామిరెడ్డి పేర్కొన్నారు మంగళవారం పెదకాకాని మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలలో స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యతో కలిసి ఎంపీ అయోధ్యరామిరెడ్డి పాల్గొన్నారు తొలుత పెదకాకాని గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం పెదకాకాని గ్రామం నందు నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ఎంపీ ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు పెదకాకాని గౌడ పాలెం నందు నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఎంపీ అయోధ్యరామిరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్ తరాలు బాగుండాలని తపనతో తన పాలనలో విద్యకు వైద్యానికి వ్యవసాయానికి పెద్ద పీట వేస్తూ ప్రజా ఆరోగ్యానికి నాణ్యమైన చదువుకు లాభసాటి వ్యవసాయానికి భరోసా ఇస్తూ ముందుకు వెళుతున్న జగన్మోహన్ రెడ్డిని 2024 ఎన్నికలలో భారీమెజార్టీతో గెలిపించాలని కోరారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి మ్యానిఫెస్టో పూర్తిస్థాయిలో అమలుపరిచి పేదల జీవితాల్లో వెలుగు నింపిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చెందుతుందని అన్నారు అన్ని రంగాలను అభివృద్ధి చేస్తూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకువచ్చారని అన్నారు కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు తుళ్ళిమిల్లి శ్రీనివాసరావు జిల్లా పరిషత్ సభ్యురాలు గోళ్ళ జ్యోతి జిల్లా వర్క్ బోర్డ్ సభ్యులు నంబూరు సుభాని గ్రామ సర్పంచ్ గోళ్ళ స్వరూప రాణి పెదకాకాని శివాలయం చైర్మన్ అమ్మిశెట్టి శంకర్రావు పొన్నూరు మార్కెట్ డైరెక్టర్ బందెల ఉదయ శంకర్ కుంకి రామారావు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకర కృష్ణారెడ్డి ఆలపాటి రాఘవ వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సామాజిక సేవ ప్రతి ఒక్కరి బాధ్యత - ఎమ్మెల్యే కిలారి

మేజర్ న్యూస్ : తోటి వారికి సహాయం చేయడం దైవ సేవతో సమానమని సామాజిక సేవను ప్రతి ఒక్కరు బాధ్యతతో నిర్వహించినప్పుడే సమాజంలో అసమానతలు తొలగి సమ సమాజం ఏర్పడు తుందని పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య పేర్కొన్నారు మంగళవారం వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా పెడతా కానీ సెంటర్లో రాధా రంగా యువసేన కాపు జన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య ముఖ్య అతిథులుగాహాజరయ్యారు ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవత్వంతో



పేదలకు సహాయం చేయడానికి ముందుకు వచ్చిన ఆధారంగా యువసేన కాపు జన సంక్షేమ సంఘం ప్రతినిధులను అభినందించారు భవిష్య త్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు ఎంపీ అయోధ్యరామిరెడ్డి మాట్లాడు తూ రంగా వర్ధంతి సందర్భంగా ఆయన ఆశయ సాధనకు రాధా రంగా యువసేన కాపు జన సంక్షేమసంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేయడం అభినం దనీయమని అన్నారు ఈ కార్యక్రమా లకు ముందుకు వచ్చిన వంగవీటి నరేంద్ర వెంకట్రావు సిద్దు , శశి బాబు చైతన్య సత్యనారాయణ శివరామకృష్ణ తదితరులను ఎంపీ ప్రత్యేకంగా అభినందించారు

# ముఖ్యమంత్రిని కలిసిన రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ డైరెక్టర్ గాదే సుజాత



గుంటూరు, మేజర్ న్యూస్:ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి గుంటూరు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ డైరెక్టర్ గాదె సుజాత పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. సభా వేదిక స్థలంలో గాదె సుజాత ఆధ్వర్యంలో మహిళా నేతలు సీఎం జగన్ ను కలిశారు. ఈ సందర్భంగా ఖనిజ అభివృద్ధి సంస్థ సంబంధించిన అంశాలను గాదె సుజాత ముఖ్యమంత్రి జగన్ కు వివరించారు. వైసిపి ప్రభుత్వం హయాంలో ఖనిజభివృద్ధి సంస్థ సాధించిన ప్రగతిని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గాదె సుజాతకు సూచించారు. గాదే సుజాత మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి తీసుకు వెళ్ళటమే లక్ష్యంగా క్రీడా చరిత్రలో మహా యజ్ఞాన్ని ముఖ్యమంత్రి జగన్ చేపట్టటం అభినందనీయమని ప్రశంసించారు. వైసీపీ ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకు వెళ్ళటమే ధ్యేయంగా పనిచేస్తామని గాదే సుజాత ముఖ్యమంత్రి కి హామీ ఇచ్చారు

# మంగళగిరి తటస్థ ప్రముఖులతో నారా లోకేష్ భేటీ

మంగళగిరి, మేజర్ న్యూస్: రాష్ట్రంలో అరాచకపా లనపై సమరభేరి మోగిస్తూ రాష్ట్రవ్యాప్తంగా 226రోజులపాటు 3132 కి.మీ.ల మేర పాదయాత్ర పూర్తిచేసిన యువనేత నారా లోకేష్... 11నెలల తర్వాత తొలిసారి సొంతగడ్డపై పర్యటించారు. యువగళంతో అధికారపార్టీ అవినీతి, అక్రమాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టి అధికారపార్టీకి కంటిమీద కునుకులేకుండా చేసిన యువనేత సుదీర్ఘకాలం తర్వాత మంగళగిరిలో పర్యటించడంతో నియోజకవర్గ ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు తటస్థ ప్రముఖులను కలిసి నియోజకవర్గంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన అభివృద్ధి ప్రణాళికలపై వారితో చర్చించారు. తొలుత ఆత్మకూరులో మంగళగిరి మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు,



మంగళగిరి పట్టణంలో అతిపెద్ద మాస్టర్ వీవర్ అయిన జొన్నాదుల వరప్రసాద్ నివాసానికి వెళ్లి ఆయనతో భేటీ అయ్యారు. మంగళగిరిలో చేనేతలు, నేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, రాబోయే రోజుల్లో వారి కోసం చేపట్టాల్సిన సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. పద్మశాలీ యుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి దీర్ఘకాలంగా పోరాడుతున్న కనకయ్య పలు సమస్యలను ఈ సందర్భంగా యువనేత దృష్టికి తెచ్చారు. అల్మాస్ 2021లో టర్కీలో జరిగిన ఆసియన్ అక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ అండ్ బెంచ్ ప్రెస్ చాంపియన్ షిప్ పోటీల్లో గోల్డ్ మెడల్, 2020లో గజియాబాద్ లో జరిగిన నేషనల్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పతకం సాధించారు.

# వంగవీటి రంగా ఆశయ సాధనకై పాటుపడదాం



తెనాలి,మేజర్ న్యూస్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజా సమస్యల పోరాటానికై తన ప్రాణాలను సైతం అర్పించిన మహనీయుడు స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా అని,ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని,పవన్ కల్యాణ్ కు సహకరించి అధికారం చేతబట్టి రంగా లక్ష్యం నెరవేర్చుకుందామని జనసేన నాయకులన్నారు.మంగళవారం రంగా35 వర్ధంతి సందర్భంగా తెనాలి జనసేన పార్టీ కార్యలయంలో ఆ మహనీయుడికి నివాళులు అర్పిస్తూ జనసేన పార్టీ నాయకులు ప్రసంగించారు.ప్రతి ఒక్కరు రంగా ఇచ్చిన పిలుపు మేరకు చేయి చేయి కలుపు చేజారదు గెలుపు నినాదంతో ప్రతి ఒక్కరిని కలుపుకొని వెళ్లి రాబోవు ఎన్నికలలో జనసేన ప్రభుత్వాన్ని స్థాపించాలని రంగా కన్న కలలను సాకారం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ పసుపులేటి మురళీకృష్ణ,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండారు రవికాంత్,జిల్లా ఉపాధ్యక్షులు ఇస్మాయిల్,జనసేన నాయకులు హరిదాసు గౌరీ శంకర్, తోటకూర వెంకట రమణారావు,దివ్వల మధుబాబు,ఎర్రు వెంకయ్య నాయుడు,అమ్మిశెట్టి హరికృష్ణ, పసుపులేటి వెంకట నరసమ్మ, తిన్నలూరు విజయలక్ష్మి,దంతాల కిరణ్ కుమార్,గ్యాలం వేణు,గుంటూరు కృష్ణమోహన్, మల్లవరపు ఆనంద్,పెరికల రాంబాబు,బెల్లపు యశ్వంత్ కుమార్,దివ్వెల ఏడుకొండలు,మంచాల సురేష్,జన సైనికులు పాల్గొన్నారు.

# సీఎం కార్యక్రమానికి పటిష్ట బందోబస్తు

గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నల్లపాడులో జరిగిన ‘ఆడు దాం ఆంధ్ర’ కార్యక్రమానికి మంగళవారం పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. రేంజ్ ఐజి పాల రాజు, జిల్లా ఎస్పీ ఆరిఫ్ ఆఫీజ్‌ల ఆధ్వర్యంలో పలు వురు ఏఎస్పీలు, డిఎస్పీలు,



సిఐలు, ఎస్సైలు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా హెలి ప్యాడ్ వద్ద సీఎం జగన్ కు రేంజ్ ఐజి, జిల్లా ఎస్పీ పూలగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. సభ వేదిక, ప్రధాన రహదారి, క్రీడా మైదానంలో భద్రత ఏర్పాట్లు చేశారు. సౌత్ డిఎస్పి మహబూబ్ బాషా లయోలా పాఠశాలప్రధాన ద్వారం వద్ద సిబ్బందికి సలహాలు, సూచనలు అందించారు.

# ఆడుదాం ఆంధ్ర క్రీడలను ప్రోత్సహిస్తుంది:ఎమ్మెల్యే శివకుమార్



తెనాలి,మేజర్ న్యూస్:ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమం ద్వారా క్రీడలు ప్రోత్సహించడానికి దోహదపడుతుందని శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు.చెంచుపేట అమరావతి ప్లేట్స్ లోని స్వర్గీయ అన్నాబత్తుని సత్యనారాయణ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంద్ర క్రీడల పోటీలను మంగళవారం అన్నాబత్తుని శివకుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమం ద్వారా క్రీడలను ప్రోత్సహించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ఏర్పాటు చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు, చైర్మన్ తాడిబోయిన రాధిక,కౌన్సిలర్ మట్లపూడి సంధ్యారాణి, ఎంఈఓ లక్ష్మీనారాయణ, మట్లపూడి రాజేశ్వరరావు పాల్గొన్నారు.

## మంత్రి రోజాకు అంగన్వాడీల నిరసన సెగ



మంగళగిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర మంత్రి ఆర్కే రోజా మంగళవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానమును మంగళవారం సందర్శించారు. ఆ విషయం తెలిసిన అంగన్వాడీలు నిరవధిక సమ్మె శిబిరం నుండి దేవస్థానానికి చేరుకున్నారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కారానికి గత 15 రోజులకు అంగన్వాడీలు నిరవధిక సమ్మె చేస్తున్నారు. దీనిపై మంత్రి రోజాను కలవడానికి వెళ్లగా సెక్యూరిటీ సిబ్బంది రోజున కలవకుండా అడ్డుకోవడం జరిగింది. దీంతో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు నిరసన వ్యక్తం చేశారు. తమ సమస్యలు వినడానికి కూడా మంచి రోజా నోచుకోకపోవడాన్ని నిరసించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకురాలు హేమలత, రుక్మిణి, వినీల, మేరీ రోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## హక్కులు సాధించేందుకు మున్సిపల్ కార్మికులు ధర్నా ర్యాలీ



పొన్నూరు మేజర్ న్యూస్ : మా హక్కుల సాధన కోసం పొన్నూరు పట్టణంలో మున్సిపల్ కార్మికులు మంగళవారం భారీ ర్యాలీ ప్రదర్శన చేపట్టారు. న్యాయమైన తమ హక్కులను సాధించేందుకు కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా ర్యాలీ నిర్వహించారు. సిఐటియు నాయకులు నిమ్మకూరు రమేష్ బాబు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి ఐలాండ్ సెంటర్ వరకు ర్యాలీ చేపట్టారు. మున్సిపల్ సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు మంగమ్మ, భూషమ్మ, ట్రాక్టర్ డ్రైవర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి రంగా ఆశయాలు నెరవేర్చేది ఒక్క జనసేన మాత్రమే



గుంటూరు, మేజర్ న్యూస్: జనసేన ఆధ్వర్యంలో నగరంలో భారీగా రంగా వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ, పేద బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికై తన జీవిత పర్యంతం కృషి చేసిన స్వర్గీయ వంగవీటి మోహన రంగా ఆశయ సాధనకు ప్రతీఒక్కరూ కృషి చేద్దామని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్, నగర అధ్యక్షులు నేరేళ్ళ సురేష్ అన్నారు. మంగళవారం వంగవీటి రంగా 35 వ వర్ధంతి సందర్భంగా మంత్రి వారి వీధి, శ్రీనివాసరావుతోట, నల్లచెరువు, నెహ్రూ నగర్, పెద్ద పలకలూరులో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరణం లేని ప్రజల మనిషి రంగా అంటూ కొనియాడారు. కులమతాలకతీతంగా ఎవరికి ఏ కష్టం వచ్చినా వారిని రంగా కంటికి రెప్పలా కాపాడేవారన్నారు. ఆపద వస్తే రంగా గుమ్మం తొక్కితే చాలు ప్రజలకు అండ లభించేదన్నారు. చనిపోయిన తరువాత కూడా ప్రజల హృదయాల్లో శాశ్వతంగా బ్రతికుండటం ఎలాగో రంగా జీవితాన్ని గమనిస్తే అర్ధం అవుతుందన్నారు. ఎవరన్నా చనిపోతే కొంతకాలానికి మరచిపోతామని అలాంటిది రంగా చనిపోయి నాలుగు దశాబ్దాలు అవుతున్నా రంగాని అభిమానించే వాళ్ళు ఎప్పటికప్పుడు పెరుగుతున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు రత్తయ్య, జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, నగర నాయకులు చింతా రాజు, చామర్థి సాగర్, మిద్దె నాగరాజు, బండారు రవీంద్ర, పావులూరి కోటి, పులిగడ్డ గోపి, డివిజన్ అధ్యక్షులు సయ్యద్ షర్ఫుద్దీన్, కొలసాని బాలకృష్ణ, రాజేష్ కన్నా, వెంకి, కోలా అంజి, పులిగడ్డ నాగేశ్వరరావు, దుర్గాప్రసాద్, రామిశెట్టి శ్రీనివాస్, వడ్డె సుబ్బారావు, నందూరి స్వామి, నైజామ్ బాబు, చింతకాయల సాయి, కోలా మల్లి, బాలాజీ, అలా కాసులు, బాలు, నాజర్ వలి, కరీముల్లా, మహర్షి, జిడుగు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఉద్యోగ భద్రత లేక యువత భవిష్యత్ ప్రశార్థకం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య. బ్యూరో : "అడుగుదాం ఆంధ్ర .. ఇది ఉద్యోగాల వేట నిరుద్యోగుల మాట" పేరుతో వ్రాసి ఉన్న తెలుపు టి షర్టు ధరించి రాష్ట్రంలో నిరుద్యోగులకు కావాల్సింది ఉద్యోగాలే కానీ పరీక్షల సమయంలో ఆటలు కాదని జాబ్ క్యాలెండరు ఇవ్వాలి , రాష్ట్రంలో క్రీడా మైదానాలు బాగు చెయ్యాలని డిమాండ్తో తెలుగుయువత,యువజన కాంగ్రెస్ , ఎన్ఎస్ యుఐల ఆధ్వర్యంలో గుంటూరులో నల్లపాడు లయోలా కాలేజికి "ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి వస్తున్న ముఖ్యమంత్రి జగన్ కు వినతి పత్రం ఇవ్వాలని తలంపుతో లయోలా స్కూల్ గ్రౌండ్కి వెళ్తున్న గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె పవన్ తేజ,ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షులు షేక్ కరీం లతో పాటు యువజన విద్యార్థి నాయకులను మంగళవారం పోలీసులు చుట్టుగుంటలో అడ్డుకొని బలవంతంగా ఈడ్చుకెళ్లి అరెస్ట్ చేసి నగరం పాలెం పోలీస్ స్టేషన్కు తరలించారు. అరెస్ట్ అయిన యువజన నేతలను AP కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి,గుంటూరు పశ్చిమ టిడిపి ఇంచార్జ్ కోవెలమూడి రవీంద్ర,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగంశెట్టి ఈశ్వరా రావులు పరామర్శించారు అనంతరం అరెస్టైన 20 మంది నేతలను వ్యక్తిగత పూచి కత్తు పైన విడిచి పెట్టారు.గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూలి రాష్ట్రంలో ఉద్యోగ భద్రత లేక యువత భవిష్యత్ ప్రశార్థకంగా మారి బలవన్మరణాలకు పాల్పడుతుంటే నాలుగున్నరేళ్లుగా ప్రజా జీవితాలతో ఆడుకుంది చాలక ఆడుదాం ఆంధ్ర పేరుతో బాధ్యత లేకుండా విద్యార్థులకు పరీక్షల సమయంలో అయోమయానికి గురి చేస్తూ ఆటలపోటీలతో ఎన్నికల జిమ్మికులకు పాల్పడటం సిగ్గు చేటని మరలా యువత జీవితాలతో ఆటలాడుకునేందుకు ముఖ్యమంత్రి జగన్ గుంటూరు వచ్చారా అంటూ గోబ్యాక్ సి ఎం నినాదాలతో రాష్ట్రంలో యువత నిరుద్యోగులకు కావాల్సింది జాబులేకాని ఆటలు కాదని యువత భవిష్యత్ పైన ఏమాత్రం చిత్త శుద్ధి ఉన్నా 2024 జనవరి ఒకటికి జాబులున్న జాబ్ క్యాలెండరు విడుదల చేసి యుద్ధ ప్రాతిపదికన ఖాళీ పోస్టులు భర్తీ చెయ్యాలని డిమాండ్ చేసారు. విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో గతంలో ఎప్పుడు లేనిది ఎన్నికల సమయంలో ఎందుకు ఆటల పోటీలు పెడుతున్నారో రాష్ట్ర ప్రజానీకాన్ని సమాధానం చెప్పాలని అన్నారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె పవన్ తేజ మాట్లాడుతూలి నాలుగున్నర సంవత్సరాలుగా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఈ ముఖ్యమంత్రి నేడు ఆడుదాం ఆంధ్ర అని పేరుతో కోట్ల రూపాయలను వృధా చేస్తూ నిరుద్యోగుల్ని మోసం చేస్తున్నారని అన్నారు. నేడు కేవలం ఎన్నికలు వస్తున్నాయి కాబట్టే గ్రూప్ 2 నోటిఫికేషన్ విడుదల చేశారని గ్రూప్ 2లో దాదాపు 2000 పైగా ఖాళీగా ఉంటే కనీసం 1000 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వకపోవడంపై మండిపడ్డారు. ముఖ్యమంత్రి మోసాన్ని నిరుద్యోగులు తెలుసుకున్నారని రానున్న ఎన్నికల్లో ఇడుపులపాయకి అంకితం చేస్తారని అన్నారు.ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షులు షేక్ కరీం మాట్లాడుతూలి ఆడుదాం ఆంధ్ర సరే జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల 35వేల ఉద్యోగాలు ఎప్పుడు భర్తీ చేస్తారు ఈ రాష్ట్రంలో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ కూడా భర్తీ చేయకపోవడంతో 1345 మంది ఆంధ్ర రాష్ట్ర నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకోవడం దుర్మార్గంగా భావిస్తూ వాళ్ల కుటుంబాలను ఆదుకొని ఇంటికొక ఉద్యోగం ఇవ్వాలంటూ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్ ,కార్యనిర్వాహక కార్యదర్శి మన్నెం శ్రీనివాస్ రావు,కార్యదర్శులు ఈదర త్రినాద్, మాచవరపు దాసు, యువజన కాంగ్రెస్ పశ్చిమ అధ్యక్షులు మెహమూద్. రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చార్లెస్ ప్రదీప్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తిరుమల్ రావు, సిటీ ఇంచార్జ్ యేసు రాజు, మదన్, టిడిపి నాయకులు కొల్లా నాగుల్ , పొట్లూరి వెంకటేశ్వరావు, తెలుగుయువత నాయకులు చిక్కాల శివరామ కృష్ణ, శొంఠినేని అనిల్, చింత వినోద్, శేషాద్రి సాంబశివరావు, బొర్రా అజిత్, సంపత్ తతితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు. నారా లోకేష్ ఆర్థిక సహాయం




దుగ్గిరాల ,మేజర్ న్యూస్ : దుగ్గిరాల నియోజకవర్గంలోని పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వివిధ సంక్షేమ కార్యక్రమాలు ద్వారా సహాయ సహకారాలు అందిస్తున్నారని నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య అన్నారు దుగ్గిరాల గ్రామం లోని చిరు వ్యాపారస్తులకి మంగళవారం 32 మంది కి తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తన సొంత నిధులతో టిఫిన్ బండ్లు తోపుడు బండ్లు ఇస్త్రీ పెట్టెలను నాయకులు చేతుల మీదుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు .ఆర్థిక సహాయాన్ని అందుకున్న చిరు వ్యాపారులు నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలిపారు .ఈ సందర్భంగా నందం అబద్దయ్య మాట్లాడుతూ తమ కాళ్ళ మీద తమ నిలబడుతూ ఉపాధి పొందుతున్న పేద బడుగు బలహీన వర్గాల తోడ్పాటుకు అందించాలని నిర్ణయించుకున్న నారా లోకేష్ తన సొంత నిధులతో వివిధ రకాల విలువైన బండ్లను అందిస్తున్నారని పేర్కొన్నారు .మంగళగిరి నియోజకవర్గంలో ఇప్పటికే పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి నారా లోకేష్ అండగా ఉంటున్నారని అన్నారు .ఆర్థిక సహాయాన్ని అందజేయటంతో పాటు ఆరోగ్య రథం , ద్వారా ఉచిత వైద్య సదుపాయాలు అందిస్తున్నారని తెలిపారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవి గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మండల పార్టీ అధ్యక్షురాలు కే. సంనేని శ్రీ అనిత, రాష్ట్ర టిడిపి వాణిజ్యభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు, నియోజకవర్గ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు వల్లూరు నరసింహారావు ,టిడిపి సీనియర్ నాయకులు వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ ,దోస్త్ అధ్యక్షులు మిక్కిలినేని గాంధీ , జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్ రావు తెలుగు మండల తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి చంటి ,దుగ్గిరాల గ్రామ పార్టీ అధ్యక్షులు కాకా వెంకటేష్ కుమార్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి హర్షవర్ధన్, వాసిరెడ్డి సుధాకర్, పసుపులేటి రవి ,తాడి.కొండ ఏడుకొండలు ,నక్కా చిరంజీవి, పసుపులేటి వరదరాజులు లంక ఫణి ,లంక శ్వేత. ఫణి, కీర్తి ప్రసాద్ ,కీర్తి తేజ, నిమ్మగడ్డ పాండురంగారావు ,నిమ్మగడ్డ యుగంధర్ ,గద్దె వాసు తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ కాలంలో ప్రజా నాయకుడిగా ఎదిరిన వంగవీటి రంగా



గుంటూరు, మేజర్ న్యూస్ : స్వర్గీయ వంగవీటి మోహన రంగా ఏ ఒక్క కులానికో చెందిన వ్యక్తో కాదని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు అన్నారు. మంగళవారం వంగవీటి మోహన రంగా గారి 35వ వర్ధంతిని పురస్కరించుకొని నగరంలోని శ్రీనివాసరావుపేట అజయ్ దాబా సెంటర్ మరియు ఎత్తు రోడ్డు సెంటర్ల వద్ద గల ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నేడు వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాలలో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగిందన్నారు. వంగవీటి మోహన రంగా గారు చిరస్మరనీయుడని, తక్కువ కాల వ్యవధిలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్నారని తెలియచేశారు. వంగవీటి మోహన రంగా ఎంతో కాలం రాజకీయాలలో లేరని, చాల తక్కువ వ్యవది .లోనే ఆయన ప్రజా నాయకునిగా ఎదిగారన్నారు. ఆయన నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటూ, ప్రజల మనిషిగా ఎదిగారని తెలియచేశారు. వంగవీటి రంగా గారి ఆశయాలకు అనుగుణంగా వై.యస్. ఆర్.సి.పి కాపుల అభివృద్ధికి మరియు పార్టీలో వారికి అధిక ప్రాదాన్యతనిచ్చిందని తెలియచేశారు. ఎప్పటికైనా కాపుల అభ్యున్నతికి మరియు రంగా గారి ఆశయాలని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే సాఫల్యం చేస్తుం దని తెలియచేశారు. సదరు కార్యక్రమం లో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు నిమ్మల వెంకటరమణ, గేదెల నాగరంగమణి రమేష్,సాదు ఉమామహేశ్వరి రాజేష్, అందుగుల సంతోష్, వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గులాం రసూల్, వై.యస్.ఆర్.సి.పి నాయకులు ఖాజా మొహిద్దీన్, కాపు నాయకులు,రంగా గారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.